సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 04 డిసెంబర్ 2024 | పేజీలు 13

విభిన్న ప్రతిభావంతుల సమస్యల

# పరిష్కారానికి కృషి చేస్తాం




జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడు కలు నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో ఉన్న రూస ఆడిటోరియం హాలులో మంగళవారం విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజ మ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ ఈరోజు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం కానీ నా దృష్టిలో మీరంతా అత్యంత ప్రతిభావంతులని

మిగతా 2లో

## లేపాక్షి ఆలయంలో స్కానర్లు ఏర్పాటు

లేపాక్షిలోని వీరభద్రస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో మంగళవారం స్కానర్లను ఏర్పాటు చేశారు.

08




## సభ్యత్వ నమోదును సీరియస్‌గా తీసుకోండి

06

## నేటి నుంచి సుబ్రహ్మణ్యస్వామి షష్టి ఉత్సవాలు

04

అసాంఘిక కార్యకలాపాల కట్టడికి,

# నేరాల నియంత్రణకు డ్రోన్లతో చెక్ పెట్టండి



డ్రోన్లు ఆపరేటింగ్ పై శిక్షణను ప్రారంభించిన జిల్లా ఎస్పీ



జిల్లా ఎస్పీ పి.జగదీష్

- జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల నుండి డ్రోన్లు ఆపరేటింగ్ కోసం సిబ్బంది కేటాయింపు
- 30 మంది సిబ్బందికి డ్రోన్లు ఆపరేటింగ్ పై ప్రత్యేక శిక్షణ, మెళకువలు
- జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో డ్రోన్లు ఎగురవేసేలా విస్తరింపు

చట్ట వ్యతిరేకంగా వ్యవహరించాలంటే భయం పుట్టేలా పోలీసుల ప్రణాళికలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అసాంఘిక కార్యకలాపాల కట్టడి, నేరాల నియంత్రణకు డ్రోన్లతో చెక్ పెట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల నుండి డ్రోన్లు ఆపరేటింగ్ కోసం ప్రత్యేకంగా 30 మంది పోలీసు సిబ్బందిని కేటాయించారు. వీరందరికీ స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో డ్రోన్లు ఆపరేటింగ్ పై ఈరోజు శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు.ప్రధానంగా నగరం/మున్సిపల్ పట్టణాలు/ మండల కేంద్రాల శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం... పేకాట ఆడటం, గంజాయి సేవించడం, అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులు నైనా బెదిరించడం, చోరీలకు పాల్పడటం, చైన్ స్నాచింగ్ చేసి పరారవ్వడం... ఇలా నేరాలకు పాల్పడేవారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చన్నారు. 3 కిలోమీటర్ల పరిధిలోని ప్రదేశాలను కవర్ చేస్తూ ఆ ప్రాంతంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, నేరాల విజువల్స్ డ్రోన్లలో సేవ్ అవుతాయన్నారు. అంతే కాకుండా.. ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు జరిగే సమయంలో డ్రోన్లు బాగా దోహదపడుతాయన్నారు. ప్రముఖుల బందోబస్తు, అధికంగా జనం గుమిగూడే

02



సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో

# డిష్యుం డిష్యుం

సెక్యూరిటీ సిబ్బంది ఇంజనీర్ పై దాడి

- సెల్ఫోన్ విసిరేసి దురుసు ప్రవర్తన
- సెక్యూరిటీ సిబ్బంది తీరుపై తీవ్ర విమర్శలు
- చర్యలు తీసుకోకపోతే విధులు నిర్వహించమని ఉద్యోగుల నిరసన
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వ్యవహారం అత్యంత ఘోరంగా మారింది. పర్యవేక్షణ పూర్తిగా లోపించడంతో సెక్యూరిటీ సిబ్బంది ఉద్యోగులపై దాడులకు పాల్పడుతున్న దుర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ అంశంతో ఉద్యోగులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వారి ఆగడాలతో తాము వేగలేమంటూ ఏకంగా తమ ఉద్యోగాలను సైతం నిర్వహించబోమని ఈ అంశానికి సంబంధించి ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఏకంగా సెక్యూరిటీ సిబ్బంది ఇంజనీర్ స్థాయి ఉద్యోగిపై దాడికి దిగిన సంఘటన చోటు చేసుకోవడంతో తీవ్ర దుమారం రేపుతోంది.. ఈ అంశంలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులను ఏకం చేసి ఆందోళన చేసేందుకు సిద్ధమవుతున్నట్లు అంతర్గత వర్గాలు తెలియజేశాయి.

**సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిత్యం ఘర్షణలే**

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్లక్ష్యం నిలువెత్తు నిదర్శనంగా మారింది. అక్కడ ఘర్షణలు నిత్య కృత్యంగా మారాయి. కనీసం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టాను సారంగా వ్యవహారం మారింది. వార్త కథనాలు ప్రచురించిన కనీస స్పందన లేకపోవడంతో ఉన్నతాధికారులు పూర్తి

03

## సుబ్బరాయసాగర్ నుంచి నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



పుట్లూరు(శింగనమల),మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలోని సుబ్బరాయసాగర్ నుంచి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆయకట్టు రైతుల కోసం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ మేరకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూసుకుంటామని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కెయం 84.00 నుండి కెయం 86.00 వరకు ఉన్న యంపిఎన్సీ కెనాల్‌ను పరిశీలించారు.గత ప్రభుత్వ వైఫల్యంతో కాలువ పెద్ద పెద్ద బండరాళ్లతో నిండి పోయిందని విమర్శించారు. నీరు సరిగా కాలువలో పారెందుకు ఉన్న రాళ్లను,వృర్థాలను తొలగించేందుకు సంబంధించిన అధికారులను కొద్ది రోజుల క్రితం ఆదేశించామని తెలియజేశారు. హెచ్ఎల్సీ శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తామని అన్నారు. సాగునీటి, తాగు నీటి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయడమైనదని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు. నీటి సరఫరా ప్రవాహం 130 రోజులు ఒకేలా ఉండే విధంగా అధికారులకు నిర్దేశించి నట్లు తెలిపారు. సుబ్బ రాయసాగర్ నీటి విడుదలతో, పుట్లూరు, గరువుచింతల, కోమటికుంటల గ్రామ చెరువుల కు నీరు చేరిక పట్ల రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయ ఉద్యోగులంతా తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయాలి...

### నార్పల, గూగూడు గ్రామాల్లో పర్యటించిన పంచాయితీ అధికారి నాగరాజ నాయుడు

**అనంతపురం మేజర్ న్యూస్** : సచివాలయ ఉద్యోగులందరూ తప్పనిసరిగా నిర్ణీత సమయానికి బయోమెట్రిక్ హాజరు వేయాలని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజ నాయుడు ఆదేశించారు. మంగళవారం ఆయన నార్పల గూగూడు గ్రామాల్లో పర్యటించారు. స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో ఇంటి పన్ను వివరాలు కంప్యూటరీకరణ, హౌస్ టు హౌస్ జియో ట్యాగ్ నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పి ఆర్ వన్ యాప్ కార్యక్రమంలో భాగంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని, ఓ హెచ్ఆర్‌సి ట్యాంక్ శుభ్రతను పరిశీలించారు. తడి చెత్త పొడి చెత్త తప్పనిసరిగా ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రంలోని వేయాలని సూచించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు..



### నగదు రూ,8,770, 4 గురు అరెస్టు..

**తాడిమర్రి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఆదేశాలతో. తాడిమర్రి మండలం లోని మద్దెల చెరువు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై ఎస్ఐ కృష్ణవేణి తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేయడంతో పాటు రూ. 8,770,,నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. జూదరులపై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు.

## పంటల బీమా పథకంను సద్వినియోగం చేసుకోండి



**పామిడి, మేజర్ న్యూస్** :మండలంలోని రైతులు రబీ 2024-25 పంటల బీమా పథకంను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి లీనా వసుంధర పేర్కొన్నారు. మండలంలోని పీ కొండాపురం, రామరాజుపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంటలకు వ్యాపించిన తెగుళ్లు వాటి నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలుపై అవగాహన కల్పించారు. అలాగే వేరుశనగ, జొన్న, మెక్క జొన్న, వరి, శనగ పంటలకు బీమా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరావు, ఎంపిఈఓ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల గోడు పట్టించుకోని కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్సీ వై శివరాం రెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుల గోడును పట్టించుకోవడంలేదని ఎమ్మెల్సీ వై. శివరాం రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో రైతులు ఒకవైపు వర్షాలు కురవక , మరోవైపు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల కాలం పూర్తవుతున్న రైతులకు కూటమి ప్రభుత్వం చేసిన మేలు ఏమీ లేదన్నారు. కనేకల్లు ప్రాంతంలో రైతులు పండించిన వరి ధాన్యం రైతులు కళ్ళల్లోనే ఉన్నాయని, ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, ఇటీవల డిఆర్సి సమావేశంలో రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరాలని గుర్తు చేశారు. వరి ధాన్యం తడిసిన, రంగు మారిన ప్రభుత్వమే మద్దతు ధరతో ఓరిని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ. 20,000 ఇస్తామని ఆమె ఇచ్చి ఇంతవరకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. గత ఏడాది పంట నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ సొమ్ము వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### విభిన్న ప్రతిభావంతుల సమస్యల

## పరిష్కారానికి కృషి చేస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. అంగవైకల్యం, వికలాంగత్వం ఉందని ఎవరు కుంగి పోవద్దని, మనో ధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం జేసీ దృష్టికి విభిన్న ప్రతిభా వంతుల సంఘ ప్రతినిధులు, సంఘ నాయకులు తమకు ఎదురవుతున్న సమస్యలు యూడిఐడి, సదరన్ ధ్రువపత్రాల జారీ, బస్సు పాసులు, విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాక్ ఉద్యోగాలు మరియు ఇతర సమస్యలను తెలియజేశారు. జెసి స్పందిస్తూ వికలాంగుల సమస్యలను అన్ని నమోదు చేయడం జరిగిందని వీటన్నిటినీ పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి అందే పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ ం నుండి అందాల్సిన పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులం దరిపై ఉందని తెలిపారు. మీ సమస్యలను పరిష్క రించే విధంగా జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా చూస్తామన్నా రు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, శారీరక లోపం ఉన్న, ఈ ప్రపంచంలో చరిత్ర సృష్టించిన లూయిస్ బ్రెయిలీ లాంటి చాలామంది గొప్పవారు ఉన్నారన్నారు. దేశంలో, మన జిల్లాలో కూడా పారా ఒలింపిక్స్ నందు ఎన్నో పథకాలు సాధించిన వారు ఉన్నారని, వారి స్ఫూర్తితో



మీరంతా ముందుకెళ్లాలని సూచించారు. నేను జిల్లా పరిషత్ చైర్మన్ అయినప్పటి నుండి ఉమ్మడి అనంతపురం జిల్లాలో కార్యాలయాలలో చాలామంది వికలాం గులని చూస్తున్నానని వారి కుటుంబానికి భారం కాకుండా ఉండేందుకు వారికి ఇచ్చిన పనిని సక్రమంగా పూర్తి చేసి వారి జీవితంలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి అభినందనలు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిభావంతులకు మూడు చక్రాల సైకల్లు, వీల్ చైర్, చంక కర్రలు, కృత్రిమ అవయములు, క్యాలిపెర్స్, అంధులకు చేతికర్రలు వయోవృద్ధులకు చేతికర్రలు, శ్రవణ యంత్రములు (చెవిటి మెపిన్లు), వినికిడి లోపం ఉన్నవారికి శ్రవణ యంత్రములు (చెవిటి మెపిన్లు) బధిరులకు టచ్ ఫోన్లు డైసీ ప్లేయర్ అందిస్తున్న పథకాలను, సదుపాయాలను వినియోగించుకుని మరింత విజయాలు సాధించే దిశగా పయనించాలని సూచించారు. అనంతరం విన్న ప్రతిభావంతులు తిమ్మప్ప, శివప్ప, అనిల్ కుమార్, విజయ్ కుమార్ లకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ఐసిడిఎస్ పిడి బియన్.శ్రీదేవి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, సూపరింటెండెంట్ వెంకటరమణ, విభిన్న ప్రతిభావంతుల సంఘ నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం మనిషికి మాత్రమే.. మనసుకు కాదు



**కూడేరు, మేజర్ న్యూస్** : కూడేరు మండలంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై వికలాంగులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీతో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకల్యం అనేది మనిషికి మాత్రమేనని మనసుకు కాదని సమాజంలో దివ్యాంగులు ఎంతోమంది వివిధ విభిన్న రూపాలలో ప్రతిభావను కనబరుస్తూ ఎదగడం మనం చూస్తూనే ఉన్నాం వైకల్యం ఉన్నప్పటికి సమాజంలో అందరితో పాటు సమానంగా విన్న ప్రతిభను కనపరుస్తూ (ఆర్ట్, డ్రాయింగ్, ఉద్యోగం) వివిధ వృత్తులలో అనేక రకాలుగా వారికున్నటువంటి విభిన్న ప్రతి పని కనబరుస్తూ వివిధ రంగాల్లో ప్రాధాన్యతను సంపాదించడం అందరితో పాటు సమానంగా ఎదగడం ఎంతో గర్వకారణమని వారు అన్నారు. వికలాంగుల ప్రతిభకు వైకల్యం అడ్డు కాదని నిరూపించారు. సమాజంలో అందరితో పాటు సమానంగా ఉన్నత స్థాయికి ఎదుగుతూ ఉండడం మనం చూస్తూనే ఉన్నాం. సమాజంలో వికలాంగుల సకలాంగులకు భిన్నంగా వైకల్యాన్ని జయించి విన్న ప్రతిభను సాధిస్తూ అంచనాలకు ఎదగడం వికలాంగుల యొక్క ప్రతిభ ఎంతో స్ఫూర్తిదాయకం వికలాంగులు సమాజ సేవలో మంచి గుర్తింపు పొందుతూ ఈ పోటి ప్రపంచంలో ఉన్నతమైన విద్యను అభ్యసిస్తూ ఒక్కొక్కరూ ఒక్క వృత్తిలో ఉన్నతమైన స్థాయిలో స్థిరపడిన వారిని ఎంతో మందిని చూశాం వికలాంగులు కూడ సమాజంలో తలెత్తుకు తిరిగే విధంగ వారిలో ఉన్నటువంటి ఆత్మస్థైర్యంతో ఏ ఒక్క వికలాంగులు కూడ నిరుస్తాహపడకుండ ధైర్యంగ నిలబడగలిగే స్థాయికి ఎదగడం చాలా గర్వంగా ఉందని వారన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల కట్టడి, నేరాల నియంత్రణకు డ్రోన్లతో చెక్ పెట్టండి

▸▸ మొదటి పేజీ తరువాయి



కార్యక్రమాలలో కూడా నేరస్తులపై నిఘా వేయవచ్చన్నారు. ప్రకృతి వైపరీత్యా లలో భాగంగా వరదలు, తదితర సహాయ కార్యక్రమాలు చేపట్టేందుకు మరియు ప్రజలను రక్షించేందుకు ఇవి ఉపయోగపడుతాయన్నారు. కొన్ని సందర్భాలలో పోలీసులు భౌతికంగా వెళ్లలేని ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించుకునే వీలుంటుందన్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రం శివారు ప్రాంతాలలో 3 డ్రోన్లను ఎగుర వేస్తున్నామని... త్వరలోనే జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో డ్రోన్లు ఎగురవేసేలా విస్తరింపు చేస్తామన్నారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు రమణమూర్తి, ఇలియాజ్ బాషా, సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## జేసీ దివాకర్ రెడ్డి కళాశాల విద్యార్థుల ప్రతిభ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** పెద్దపప్పూరు మండల పరిధి లోని జూటూరు గ్రామంలో ఉన్న జెసి దివాకర్ రెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థు లు వివిధ ఆట పోటీల్లో ప్రతిభ కనపరిచినట్లు కర స్పాండెంట్ జానకి నాథ్ రెడ్డి, అసోసియేట్ డీన్ ఎం.ఎల్.ఎన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా నవంబర్ నెలలో 11 తేదీ నుండి28 వరకు తిరుపతి, బాపట్ల, నైరా వ్యవసాయ కళాశాలలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జరిగిన అథ్లెటిక్స్, సాంస్కృతిక, సాహిత్య విభాగాల్లో చెస్ లో భవాని ప్రథమ స్థానం, 200, 100 మీటర్ లో వైష్ణవి ప్రథమ స్థానం బాలికలు నిలిచినట్లు తెలిపారు. అలాగే 400 మీటర్స్ లో పుష్పందర్ రెడ్డి ప్రథమ స్థానం, హై,జంపులో సిద్ధార్థ ప్రథమ స్థానం, వాలీబాల్ లో పురుషులు ద్వితీయ స్థానం, 200 మీటర్స్‌లో పుష్పందర్ రెడ్డి ద్వితీయ స్థానం, జావలిన్,త్రో లో రాజ్ కుమార్ ద్వితీయ స్థానం, 100 మీటర్స్ లో పుష్పందర్ రెడ్డి తృతీయ స్థానం, 300 మీటర్స్ లో రామకృష్ణ తృతీయ స్థానం, పోస్టర్ మేకింగ్ లో హరి కిరణ్ ద్వితీయ స్థానం విజయం సాధించినట్లు వారు తెలిపారు.

### అదనపు ఆహారం ఆవశ్యకతను

## తల్లులకు వివరించాలి

### - వైద్యాధికారి డాక్టర్ పావని



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : చిన్నారులకు ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలన్న విషయాన్ని తల్లులకు అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ పావని ఆశా కార్యకర్తలకు తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశాలకు అవసరమైన ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు పుట్టినప్పటినుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే సరిపోతాయని , తరువాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని చెప్పారు. చిన్నారుల పట్ల సరైన పోషణ లేకుంటే శారీరక, మానసిక ఆరోగ్యం కుంటు పడుతుందని తెలిపారు. వయసుతోపాటు పిల్లలకు ఇచ్చే ఆహారం కూడా పెంచాలని వివరించారు. గృహ సందర్శన సమయంలో అవసరమైన కిట్లు తీసుకెళ్లాలని సూచించారు. కిల్కారి మొబైల్ నెంబర్ ను ప్రతి గర్భిణీ స్త్రీల ఫోన్లలో అందుబాటులో ఉంచి, కిల్కారి మొబైల్ సేవలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం, బాలవివాహాల నివారణ చట్టంపై గ్రామాల్లో అవగాహన పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం లు పద్మావతి, కోమల, చాముండేశ్వరి, హేమలత, సలీమా, లలిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## - ఏపీటీఎఫ్ నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏపీటీఎఫ్ నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం 150 మంది ఉపాధ్యాయుల చేత సభ్యత్వం నమోదు చేశారు. ఏపీ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల సమస్యలన్నీ కూటమి ప్రభుత్వం పరిష్కార దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందని ఉపాధ్యాయ లోకమంతా ఎంతో ఆశతో ఉన్నదని, కానీ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఐదు నెలలు అయినప్పటికిని ఇంతవరకు కూడా ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదన్నారు. కూటమి ప్రభుత్వం భారీ మెజార్టీతో గెలవడానికి ఉపాధ్యాయులు కూడా కీలక పాత్ర పోషించారని విషయం ప్రభుత్వానికి తెలుసన్నారు. చాలాకాలం నుండి పెండింగ్లో ఉన్న డిఏ అరియర్స్ కానీ, ఐఆర్ గురించి కానీ పిఆర్సి పైన చర్చలు గాని, ఏపీ జి ఎల్ ఐ సి లోను మరియు పిఎఫ్ లోను విషయంలోగాని సకాలంలో మంజూరు చేసే పరిస్థితి కనపడలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల ఆర్థికపరమైన అంశాల మీద రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి వీలైనంత త్వరగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పత్రికాముఖంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర కార్యదర్శి నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు, జిల్లా కౌన్సిలర్ జి విశ్వనాథ్, మండల అధ్యక్ష కార్యదర్శులు జయప్రసాదరావు, నబి రసూల్, కార్యవర్గ సభ్యులు రవి, ఖాజావలి, వారిసు, షేక్షావలి, భాస్కర, నరసింహులు, నూర్ మహమ్మద్, రమేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ప్రాథమిక పాఠశాల 4,భవిత కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ యందు ఉన్న ఫాదర్ ఫెర్రర్, విగ్రహమునకు పూలమాల సమర్పించి అధికారులు మంగళ వారం వికలాంగుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భవిత కేంద్రం నందు మండల విద్యాధికారి కాసెప్ప ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ నాగేశ్వర్ రెడ్డి, ఏపీవో రమేష్, మండల వికలాంగుల అధ్యక్షుడు కదిరిప్ప నాయుడు, ఉపాధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్, మండల పరిధి వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.




## మన మరుగుదొడ్లు.. మన గౌరవం

### ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం ర్యాలీలో ప్రభుత్వ అధికారులు

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని ప్రభుత్వ అధికారులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కలిసి మంగళవారం రోజున మరుగుదొడ్ల దినోత్సవం ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరుగుదొడ్లు వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను కచ్చితంగా ఉపయోగించాలని బహిరంగ ప్రదేశాలలో విసర్జిస్తే వాటి వల్ల వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగిస్తూ శుభ్రత పాటించాలని ఉపయోగంలో లేని మరుగుదొడ్లను మరమ్మతులు చేసి వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలని సామూహిక మరుగుదొడ్లను అందంగా తీర్చిదిద్ది ఉపయోగిస్తూ వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ అలాగే పరిశుద్ధ కార్మికులను గుర్తించి మరుగుదొడ్లకు యొక్క ఉపయోగం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుళాయి స్వామి, ఈఓఆర్డి రాధాకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఏఈ నాగ దివ్య, హెచ్ఎం శ్రీదేవి, పి ఈ టి అక్కలప్ప, ఉపాధ్యాయులు అమర్నాథ్, వీరనారాయణ స్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హీరేహాళ్ పిహెచ్సి సేవలు అమోఘం

### వైద్య అధికారి శ్రావణ్ కుమార్ చొరవ ప్రతిభ



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** హీరేహాళ్ మండల కేంద్రంలోని పిహెచ్సి ఆసుపత్రి లో రోగులకు, సేవలను విస్తృతం చేస్తూ పిహెచ్సిలో అమోఘంగా ప్రతిభ చాటుతున్నారు వైద్యాధికారి శ్రావణ్ కుమార్. వివరాల్లోకి వెళితే హీరేహాళ్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ( హెచ్ సి ) లో ప్రతి గురువారం గర్భిణులకు, సేవలందిస్తున్నారు. అంతేకాకుండా మండలంలో వివిధ గ్రామాలలో పర్యటిస్తూ తనదైన ముద్ర చాటుకుంటున్న వైద్యాధికారి శ్రావణ్ కుమార్ అంటూ ప్రజలు మెచ్చుకుంటున్నారు. హీరేహాళ్ పీహెచ్ సీకు గత ఏడాది ఉత్తమ క్లీన్ అండ్ గ్రీన్ లో భాగంగా అవార్డు రావడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆ వైద్యాధికారి శ్రావణ్ కుమార్ కు చొరువ ప్రతిభ, ఆయన చేస్తున్న సేవలకు మండల ప్రజలు కితాబిచ్చారు. ఇలా మండల కేంద్రంలో పిహెచ్సి మంచి ప్రతిభను చాటుకుంటుంది.

## రైతు సేవ కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో మంగళవారం రోజున డిపిఎం ఆదేశాల మేరకు ఏవో విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు అయిన ఎల్-1 లు వన్నూరప్ప, కుల్లాయప్ప, సురేష్ బాబు లతో క్లస్టర్ మీటింగ్ ఏర్పాటు చేసి సుస్థిర వ్యవసాయ కార్యకర్తలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుస్థిర వ్యవసాయంలో రైతులు వివిధ పద్ధతుల ద్వారా ఏటీఎం మోడల్ ను ఏ గ్రేడ్, డి ఆర్ పి మోడల్, ప్యాడ్డి మోడల్ మరియు ఏకంగా సంవత్సరం పాటు పచ్చదనంగా ఉండే పంటలైన పి ఎం డి ఎస్ మోడల్ ను వేసుకోవడం రైతులు ఆర్థికంగా లబ్ధి పొందవచ్చు అని తద్వారా రైతుల యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ప్రతి ఒక రైతు సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా రైతులకు సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించాలని అలాగే సుస్థిర వ్యవసాయ పద్ధతుల్లో వేసినటువంటి పంటలకు అమృతం ఎలా తయారు చేసుకోవాలో సుస్థిర వ్యవసాయ పంటలపై ఎలా ఉపయోగించాలో రైతులు కు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్-1 లు వన్నూరప్ప, సురేష్ బాబు ఎన్ఎఫ్ఏ, కుల్లాయప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చౌక ధాన్యమును సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోండి : తహసిల్దారునకు వినతి



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రభుత్వ చౌక ధాన్యాల యందు వినియోగదారులకు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం యాడికి తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ ప్రతాపరెడ్డికు చంద్రశేఖర్ రాయల్ వినతి పత్రం అందజేశారు. ప్రతినెల ప్రభుత్వ చౌక ధాన్యపు కేంద్రాలలో బియ్యం, చక్కెర, కంది బేడలు, జొన్నలు, రాగులు వినియోగదారులకు పంపిణీ చేయాల్సి ఉండగా, డీలర్లు రెండు రోజులు మాత్రమే పంపిణీ చేసి, అనంతరం కేవలం బియ్యము చక్కర మాత్రమే వినియోగదారులకు పంపిణీ చేస్తున్నట్లు, ఇదేమని అడిగితే మాకు సరుకులు అంతే వచ్చాయని బదులు సమాధానం ఇస్తున్నారని, మీరు ఎక్కడైనా ఫిర్యాదు చేసుకోండని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా తహసిల్దార్ స్పందించి మండల పరిధిలోని రేషన్ వినియోగదారులకు తగు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## పంటల బీమాను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారి శుభకర్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రబీలో సాగుచేసిన పప్పుశనగ, జొన్న పంటలకు రైతులు పంటల బీమా చెల్లిస్తేనే పరిహారం అందేందుకు అర్హత ఉంటుందని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. మండల కేంద్రంలోని పంట పొలాలను ఏవో శుభకర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు. పొలాల్లో రైతులను సమన్వయపరిచి వారికి పంటల బీమా పట్ల అవగాహన కల్పించారు. రైతులు రబీలో సాగుచేసిన పప్పుశనగ, జొన్న పంటలకు భీమా చెల్లించాలని చెప్పారు. బీమా గడువు డిసెంబర్ 15 వ తేదీతో ముగుస్తుందని, వీలైనంత త్వరగా రైతులు మీసేవా కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లకు వెళ్లి రైతు వాటా కట్టాలని తెలిపారు. పప్పు శనగకు రైతు వాటా ఎకరాకు రూ.450లు, జొన్న ఎకరాకు రూ.315లు చొప్పున చెల్లించాలని వెల్లడించారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం తో పాటు పంట ధ్రువీకరణ పత్రాన్ని కేంద్రాలకు తీసుకుపోవాలని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాస్, రైతు సేవా కేంద్రం సిబ్బంది లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో

# డిషుం.. డిషుం

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో అక్కడ రోజురోజుకు ఇలాంటి వ్యవహారాలు తారస్థాయికి చేరుతున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో ఇలాంటి సంఘటనలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉన్నప్పటికీ అక్కడ పర్యవేక్షించే అధికారులు లేక ఇష్టానుసారంగా వ్యవహారం కొనసాగుతోంది.

### మితిమీరుతున్న సెక్యూరిటీల ఆగడాలు

ఏకంగా మద్యం మత్తులో ఉన్న ఓ సెక్యూరిటీ ఇంజనీర్ స్థాయి ఉద్యోగిపై దూషణలకు దిగి అతని సెల్ ఫోన్ విసిరేసినట్లు తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఉద్యోగులను ఇష్టానుసారంగా దూషణలకు దిగిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఈ పరిస్థితి మరింత దిగజారే అవసరం ఏర్పడిందని దీంతో ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోజురోజుకు వ్యవహారం దిగజారి వ్యవహరిస్తున్న అక్కడ పట్టించుకునే నాథుడే కరువయ్యారు. జిల్లా కలెక్టర్ ఈ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు త్వరలో వారిని కలిసి తమ వినతి పత్రాన్ని సమర్పించేందుకు సిద్ధమయ్యారు. ఉద్యోగ సంఘాలు ఈ అంశంపై అత్యంత సీరియస్గా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరుగుతున్న ఇలాంటి అమానుష ఘటనలకు సంబంధించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే జయరాంను కలిసిన నారాయణ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం నివాసంలో మంగళవారం నారాయణ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నారాయణ, వెటర్నరీ వైద్యులు మరియు ప్రశాంత ప్రధానోపాధ్యులు నారాయణ రెడ్డి, ప్రధాన సలహాదారులు గుర్రం, సూర్యనారాయణలు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి వెంకటేశ్వర స్వామి పటము బహుకరించినారు.

## నిరుపేద వికలాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆర్డిటి ఆఫీస్ నందు మండల వికలాంగుల సభ్యులు కలిసి ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కూడేరు మండల ఎంపీడీవో కుల్లాయ



స్వామి హాజరై వివిధ విభిన్న ప్రతిభావంతుల సంఘ సభ్యులు కలిసి స్వచ్ఛందంగా ఇచ్చిన విరాళాలతో నిరుపేద వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఏపీవో తులసి ప్రసాద్, మండల వికలాంగుల సభ్యులు, ఆర్డిటి సిబ్బంది, ఆర్డిటి విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సుబ్రహ్మణ్యస్వామి షష్టి ఉత్సవాలు

## 7వ తేదీ షష్టి సోమవారం స్వామివారి కళ్యాణం

## నేటి నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు షష్టి ఉత్సవాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో వెలసిన ప్రసిద్ధ పురాతన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి షష్టి ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. ఐదు రోజులపాటు వేడుకగా షష్టి ఉత్సవాలు జరిపేందుకు ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దినట్లు ఆలయ అధికారి చెప్పారు. ఆలయంలో జరిగే షష్టి ఉత్సవాల వివరాలను వెల్లడించారు. 2024 డిసెంబర్ 4వ తేదీ బుధవారం తదియ గురు ప్రార్థన, సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, నాంది పంచగవ్య ప్రాశనం, రక్షాబంధనం, కలశ స్థాపన, సుబ్రహ్మణ్యస్వామి మూల విగ్రహానికి పంచ పలములతో 11 కిలోల తేనెతో అభిషేకం, సాయంత్రం ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 5 వ తేదీ గురువారం చవితి ఉదయం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అష్టోత్తర (108) పచ్చి టెంకాయలు జలముతో అభిషేకం, గణపతి, సుదర్శన, లక్ష్మీనారాయణ హెూమాలు, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, సాయంత్రం నవ నాగ పూజ, కుంకుమార్చన జరుగునున్నట్లు చెప్పారు. 6న పంచమి శుక్రవారం 108 లీటర్ల పాలతో శత రుద్రాభిషేకం, నవగ్రహ పరస్పర రుద్ర స్వహా కారము,



సాయంత్రం లగ్న పత్రిక, నాగ మండలా ధరణ, కుంకుమార్చన నిర్వహించనున్నట్లు తెలిపారు. 7వ తేదీ శనివారం స్వామి వారి మూలవిరాట్ కు విశిష్ట అలంకారము, సుబ్రహ్మణ్య గాయత్రి హవనము, అభిజిత్ లగ్నంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి కళ్యాణ మహెూత్సవం, సాయంత్రం గ్రామోత్సవం, డోలనోత్సవం జరగనున్నట్లు వెల్లడించారు. 8వ తేదీ సప్తమి ఆదివారం స్వామివారికి అభిషేకం, కలశ ఉద్వాసన, వసంతోత్సవం, ధ్వజ అవరోహణ తో షష్టి ఉత్సవాలు ముగియునని చెప్పారు. అర్చకులు పివి దివాకర్ శర్మ, పివి నాగరాజు శర్మ మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా నాలుగవ తేదీ నుంచి 6వ తేదీ వరకు ప్రతిరోజు సాయంకాలం సామూహిక కుంకుమార్చన, కాలసర్ప దోషశాంతి, రాహు, కేతు కుజ గ్రహముల దోషం కలవారికి శాంతి పూజా కార్యక్రమాలు, కాత్యాయని వ్రతం చేయనున్నట్లు వెల్లడించారు. షష్టి ఉత్సవాలకు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి ఆశీర్వచనం స్వీకరించాలని అర్చకులు పిలుపునిచ్చారు.




## ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగల

# ముఠా అరెస్ట్

### 22 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు స్వాధీనం

### 41 కేసులలో నిందితులుగా ఉన్న ముగ్గురు అరెస్ట్

### ద్విచక్ర వాహనం కారు.. స్వాధీనం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలలో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. వారి వద్ద నుంచి 22 లక్షల విలువచేసే 310 గ్రాముల బంగారాన్ని, ఒక ద్విచక్ర వాహనం, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీరిపై జిల్లాలో 11 కేసులు, కోలార్ తెలంగాణ ఇతర ప్రాంతాలలో 41 కేసులు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. దొంగతనాలకు పాల్పడే వారిని అత్యంత చాకచక్యంగా అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. లాక్డ్ మానిటరింగ్ సిస్టంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీ ఆంజనేయ స్వామికి తెల్ల నువ్వులతో అలంకరణ



**కనేకల్, మేజర్ న్యూస్ :** మార్గశిర మాసం సందర్భంగా కనేకల్లో మంగళవారం శ్రీ సీతారామ లక్ష్మణ సమేత శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం నుండి శ్రీ ఆంజనేయ స్వామికి అభిషేకం చేసి తర్వాత పంచామృతాభిషేకం నిర్వహించి తెల్ల నువ్వులతో స్వామివారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు విజయ్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి ఉదయం నుండి భక్తులు స్వామివారికి టెంకాయలు సమర్పించి భక్తులు దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే గంగా పూజ, ఆకు పూజ వివిధ అభిషేకాలు మహా మంగళహారతి నిర్వహించారు.

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి వేములపాడు గ్రామం నందు సోమవారం ఓ వర్గం వారు చేసిన దాడిలో పెద్ద పుల్లారెడ్డి చిన్న పుల్లారెడ్డి గాయపడిన దుర్ఘటనలో మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి తాడిపత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి అనంతరం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పత్రికాముఖంగా పోలీసులను కోరారు. ప్రశాంత వాతావరణం ఉన్న గ్రామంలో టిడిపి అధికారంలో వచ్చిన తర్వాత మధ్యాహ్నం రామచంద్రారెడ్డి వీరి అనుచరులు గుంపులుగా వీరిపైన దాడి చేయడం అమానుషం. పెద్ద పుల్లారెడ్డి పైన బలమైన గాయాలయినాయి. చిన్న పుల్లారెడ్డి తల పైన కర్రలతో దాడి చేయడం అమానుషమన్నారు. గ్రామంలో రోడ్డు విస్తరణ పంచాయతీ అధికారుల ద్వారా జరగాలని, అవసరమైతే రెవెన్యూ వారు జోక్యం చేసుకొని పోలీసు వారి సహకారంతో సామరస్య పూర్వకంగా పరిష్కారం చేయడానికి పూనుకోవాలన్నారు. సంబంధము లేని రాంచంద్రారెడ్డి వీరి అనుచరులు ఉద్దేశపూర్వకంగా దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఈ ఘటన పై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పే విధంగా ప్రయత్నం చేయాలని, దాడి చేసిన వారిపైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, సిపిఐ జిల్లా సమితి పత్రికా ముఖంగా డిమాండ్ చేసింది.



## ప్రజా సమస్యల కోసం కలిసి పనిచేద్దాం..

### ప్రభుత్వ అధికారులతో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్లు పట్టణం పరిటాల శ్రీరాములు కళ్యాణమండపం నందు ప్రభుత్వ అధికారులు మరియు సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ తామందరం కలిసికట్టుగా పనిచేద్దామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ అధికారులు అందరూ స్వచ్ఛందంగా పనిచేయాలని నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన నూతన గృహ కల్పన కానీ, కొత్త రేషన్ కార్డులు విషయంలో గాని నూతన పెన్షన్ల విషయంలో గాని ఎటువంటి సమస్య లేకుండా దగ్గరుండి పనిచేయాలని ప్రభుత్వ అధికారులకు మరియు సచివాలయ సిబ్బందికి గుంతకల్లు ఎమ్మెల్యే సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఇళ్ల కేటాయింపులో గాని మరియు కొత్త పెన్షన్లో అర్హుల విషయంలో గానీ నూతన గృహకల్పన విషయంలో గాని ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన నిర్మొహమాటంగా తనకు తెలియజేయాలని గుమ్మనూరు జయరాం ప్రభుత్వ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మరియు టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, గుంతకల్లు నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా ప్రజలకు అవగాహన కల్పించండి

### సైబర్ కేసులపై రివ్యూ చేసిన జిల్లా ఎస్పీ



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ వి రత్నం ఐపీఎస్ సూచించారు. జిల్లాలో సైబర్ నేరాల కేసులపై ఎస్పి చాంబర్లో మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ డి.ఎస్.పి, సీఐ, ఎస్ఐలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సబ్ డివిజన్ వారీగా నమోదైన కేసులు సమీక్షించారు. ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదయ్యాయి. ఎన్ని పరిష్కారం చేశారని త్వరితగతిన ఈ కేసులను పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపాలని ఎస్పీ ఆదేశించారు. సైబర్ నేరాలు పెరగకుండా వాటిని కట్టడి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు, ఉద్యోగులు, ఉన్నత హెూదాలలో ఉన్న వారు సైతం సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుతున్నారన్నారు. కొరియర్ పేరుతో మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, లక్షలు పెట్టుబడి పెడితే కోట్లు ఇస్తామని నమ్మబలకడం, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్, ఇలా ఎన్నో రకాల మోసాలకు సైబర్ నేరగాళు ఒడిగడతారని అలాంటి వారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల గురించి యువత కుటుంబంలోని వారికి, ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాల బారిన పడితే సంఘటన జరిగిన వెంటనే బాధితులు 1930 నెంబర్ కి డయల్ చేసి సమాచారం అందించడం లేదా నేషనల్ సైబర్క్రైమ్ పోర్టల్లో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సివైబి ఇఆర్సిఆర్ఐఎంఇ. జిఓవి.ఐఎన్ ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సీఐ తిమ్మారెడ్డి, డిసిఆర్బిసిఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పప్పుశనగ అధిక దిగుబడికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### - మండల వ్యవసాయ అధికారి శుభకర్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం సాగులో ఉన్న పప్పు శనగ పంటలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడికి అవకాశం ఉంటుందని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. మంగళవారం ఏవో శుభకర్ మండల కేంద్రంలోని పొలాల్లో పప్పు శనగ సాగు చేసిన రైతులను సమావేశపరిచి సస్య రక్షణ పై వారికి దిశా నిర్దేశం చేశారు. పప్పుశనగ పంటకు పదేపదే పురుగుమందులను పిచికారి చేయరాదని, ప్రతి 20రోజులకు ఒకసారి మాత్రమే పురుగు మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు. మోతాదు తక్కువగా ఉన్న చిన్న పురుగు మందుల నుంచి పెద్ద పురుగు మందుల స్థాయికి వెళ్లాలని సూచించారు. మొదటిసారి క్లోరి పైరిపాస్, వేప నూనె లాంటి వాటితో పిచికారి చేసుకోవాలని, తరువాత కొరాజెన్ లాంటి వాటితో పిచికారి చేసుకుంటే ఫలితం ఉంటుందని గుర్తు చేశారు. పెయింజెల్



తుఫానుకు పప్పుశనగ ప్రభావితం అయ్యే సూచనలు ఉన్నాయని, ఎక్కడైనా మొక్కలు చనిపోయినట్టుగాని, కాండం కుల్లడం గాని కనిపిస్తే సాఫ్ రెండు గ్రాములను లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని దీంతో కాండం కుళు ్ళ, మొక్క చనిపోవడాన్ని అరికడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాస్, రైతు సేవా కేంద్రం సిబ్బంది లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# జాతీయ వ్యవసాయ విద్యా దినోత్సవం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, ఆచార్య ఎన్ జి రంగ వ్యవసాయ విశ్విద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వ్యవసాయ విద్యా దినోత్స వం యాలేరు గ్రామంలోని పాఠశాలలో నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బి. రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ కి ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది కాబట్టి దీనిని వ్యవసాయ విద్యా దినోత్సవంగా గుర్తించారు. ఇది మొదటి భారతీయ కేంద్ర వ్యవసాయ మంత్రి, స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి రాష్ట్రపతికి నివాళి. వ్యవసాయ విద్యా దినోత్సవం భారతీయ వ్యవసాయంపై డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ యొక్క చెరగని ముద్ర యొక్క సారాంశాన్ని పొందుపరుస్తుందన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధిలో విద్య, పరిశోధన, ఆవిష్కరణల యొక్క కీలక పాత్రను నొక్కి చెబుతుందని తెలిపారు.కార్యక్రమం లో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. బి. రవీంద్రనాథ్ రెడ్డి, ఆచార్యులు డాక్టర్.ఎం. రామకృష్ణ, డాక్టర్. సి. దీప, డాక్టర్. జి. ఆదిత్య, రామాచారి, శ్రీలక్ష్మి, మౌనిక, కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలంలోని మన్నిల, ఉప్పరపల్లి గ్రామాలలోని రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించా రు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ ధికారి జె. శశికళ మాట్లాడుతూ కంది పంటలలో ఆశించిన పురుగులు, తెగుళ్ల గుర్తించి నివారణకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. రబిలో పంటలు సాగుచేసిన రైతులు ఈ నెల 15వ తేదీ లోపుపంటలకు ప్రీమియము చెల్లించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువు రైతులు సబ్సిడీ ద్వారా ట్రాక్టర్లు మంజూరు చేయాలని వ్యవసాయ అధికారిని కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ శివ రైతులకు పశు సంరక్షణ , సబ్సిడీల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి బి. మురళీకృష్ణ, రైతు సేవా కేంద్రం సహాయకులు విజయకుమార్, ఎంపీఇఓ లు అపర్ణ,చంద్రశేఖర్ మన్నిల సర్పంచ్ త్రిలోకనాథ్, ధనుంజయ, కృష్ణయ్య, రాము, నారా కాటమయ్య, వెంకటేష్, రామనయుడు, అల్లు కిరణ్, బయన్న మరియు ఉప్పరపల్లి గ్రామ రైతులు కుళ్లాయప్ప, గోవింద్ బండి కిష్టయ్య, బండి నారాయణస్వామి, బుడుగా క్రిష్ట, నవీన్, శివయ్య ఉప్పర తిరుపతయ్య ,రామచంద్ర, పాల్గొన్నారు.

# తుఫానుకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : వరి పంట ప్రస్తుతం గింజ గట్టిపడే దశ నుంచి కోత దశలో ఉన్నదనీ. ఈ వర్షానికి కోత దశలో ఉన్న వరి పంటను కోయరాదనీ. అంతకుముందే కోసినట్లయితే వదులుగా పెట్టుకున్నట్లయితే గింజలు నల్లబడకుండా మొక్క గింజలు మొలకెత్తకుండా ఉండడానికి 20 కేజీల ఉప్పు ద్రావణం చల్లుకోవాలని, ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె రామసుబ్బయ్య రైతులకు సూచించారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వివిధ పంటలు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. ఈ వర్షాలు పంటలకు ముఖ్యంగా వేరుశనగ మొక్కజొన్న వరి, శనగ పంటలకు అనుకూలం ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కే రామసుబ్బయ్య తెలిపారు.

# ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల పరిధిలోని కొడికొండ చెక్పోస్ట్ లోని సమర్ధనం దివ్యాంగుల సంస్థలో దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దార్ జగన్నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికి కానీ మనసుకు కాదన్నారు. అనంతరం దివ్యాంగుల దినోత్సవం సం దర్భంగా నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమర్ధనం దివ్యాంగుల సంస్థ సెంటర్ హెడ్ వెంకటే శ్వర్లు, ట్రైనర్స్ నరసింహమూర్తి, కవిత, ప్లేస్మెంట్ అధికారి ఎర్రిస్వామి పాల్గొన్నారు.

# శ్రీ పేట వెంకటరమణ స్వామి దేవస్థానం రథం మరమ్మతులకు రూ.1,50,116లు విరాళం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పురాతనమైన శ్రీ పేట వేంకటరమణస్వామి దేవస్థానం రథం రిపేరీలకు గాను తన వంతు విరాళంగా లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్రస్వామి దేవాలయం లేపాక్షి ఆలయ కమిటీ చైర్మెన్ సి రమానందన్ రూ.1,50,116లను ఆలయ ఈవో నరసింహ మూర్తి, అర్చకులు రామాయణం, చరణ్, ఆలయ సిబ్బంది శివశంకర్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భగీరథ నవీన్, సూర్యనారాయణ, హనుమంతు, పాల్గొన్నారు.



# ప్రజలకు సేవ చేయడంలో పోలీసు ఉద్యోగానికి మించింది లేదు

## – జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పదవీ విరమణ పొందిన ఖాదర్ బాషా, ఎస్సై, వన్ టౌన్, అనంతపురం, ముస్తఫా, ఆర్.ఎస్.ఐ, జిల్లా ఏ.ఆర్ విభాగం, అనంతపురం, చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్, వన్ టౌన్, అనంతపురం . సమాజం కోసం వీరంతా సుమారు మూడు నుంచీ నాలుగు దశాబ్దాలు పాటు సేవలందించి జీవితాలను పునీతం చేసుకున్నారన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా ముగించడం ముదావహమన్నారు. పోలీసుశాఖలో చిన్న ఉద్యోగంతో జీవితం ప్రారంభించి ఎస్ ఐ ఉద్యోగం వరకు ఎదగడం హర్షణీయమన్నారు. శేష జీవితంలో కూడా ఉల్లాసంగా జీవించేలా వాకింగ్ , తదితర అలవాట్లను పాటించాలన్నారు. పిల్లల భవిష్యత్తుకు దోహదపడాలని కోరారు. అనంతరం పదవీ విరమణ పొందిన సిబ్బందికి సన్మానం చేశారు. పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. బహుమానాలు అందజేసి శేష జీవితం సుఖంగా, ఆనందంగా గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి (పరిపాలన), ఇలియాజ్ బాషా (ఏ.ఆర్ ), డిటిసి డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, ఆర్ ఐ లు మధు, రాముడు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి శంకర్, సూపరింటెండెంట్లు ప్రసాద్, సావిత్రమ్మ, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, ఆనంద్ లు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న పోలీస్ సిబ్బందికి సన్మానం



తనకల్లు,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళుతున్న హెడ్ కానిస్టేబుల్ గౌడ్, శివ ప్రసాద్,లతో పాటు మహిళా పోలీసులు గౌరీ, ఉష రాణిలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వీరు చేసిన సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపి, ఏ ఎస్ ఐ నాగరాజు, కానిస్టేబుల్ వెంకటేష్, వెంకీ, పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పోలీసులకు సన్మానం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్ నందు బదిలీ అయిన పోలీస్ అధికారులకు, సిఐ.నరేందర్ రెడ్డి, ఎస్సై మల్లికార్జున రెడ్డి, తన సిబ్బందితో కలిసి వారికి సన్మానం చేశారు. ఏ ఎస్ఐ కిషోర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, వెంకట రాముడు, పోలీసులు సాయి, సోము, నారాయణస్వామి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీఐ, మాట్లాడుతూ ఇక్కడ పనిచేసినట్లే, బదిలీ అయిన చోట కూడా విధుల పట్ల అంకితభావంతో పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు ఉన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికపై అధికారులకు శిక్షణ



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం ఎంపీడీవో గొల్లప్ప అధ్యక్షతన నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐ నిరంజన్ రెడ్డి తాసిల్దార్ మురళీ కృష్ణ, ఇరిగేషన్ ఏఈ మహేష్, లు పాల్గొన్నారు. మండలంలోని నాలుగు సాగునీటి సంఘాలు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని, ఎన్నికల పోలింగ్ రోజు అధికారులు చేపట్టాల్సిన సూచ నలు, సలహాలను అధికారులు వివరించారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో కొడిగెనహల్లి విద్యార్థుల ప్రతిభ



పరిగి మేజర్ న్యూస్ : పరిగి మండలం కోడిగేనాహల్లి గురుకుల పాఠ శాల నుండి 53 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ , సౌత్ జోన్ స్టేట్ మీట్ పారా స్టేట్ గేమ్స్ మరియు సౌత్ జోన్ నేషనల్ గేమ్స్ లో పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ మురళీధర్ బాబు ఓ ప్రకటనలో తెలియజేశారు. వీటిలో రగ్బీ టెన్ని కాయిట్ వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ లాంగ్ జంప్ 100 మీ./400 మీ హరల్స్ డిస్కస్ త్రో యోగా 5 కిలోమీటర్స్ వాకింగ్ క్రీడలలో శ్రీకాకుళం తెనాలి గుంటూరు నెల్లూరు ప్రాంతాలకు ఆగస్టు సెప్టెంబర్ అక్టోబర్ నెలలో పాల్గొన్నారు. అదేవిధంగా 12 మంది విద్యార్థులు జాతీయ స్థాయి సెస్తో బాల్ పోటీలలో చిక్బలాపురంలో పాల్గొనటం జరిగింది. వివిధ క్రీడల యందు పాల్గొన్న ఈ విద్యార్థులను మరియు పీ యి టి షబానా బానులను ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



లేపాక్షి, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వం వేడుకలను స్థానిక లేపాక్షి భవిత కేంద్రం నందు మంగళవారం ఉదయం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 నాగరాజు మాట్లాడుతు ప్రత్యేక పిల్లలను సమానంగా చూసుకోవాలని, చాలా మంది దివ్యాంగులు కూడా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా విద్యను, అవసరాలను, ఫిజియోథెరిపి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులు నృత్యప్రదర్శనలు, డ్రమ్స్ వాయించడం, డ్రాయింగ్ వేయించడం లాంటి అంశాల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. విభిన్న ప్రతిభావంతుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు లు వివిసి గిరి. సుబ్బారావు, పీడి రామాంజినేయులు, ఐఈఆర్పి నరసమ్మ, రంగరాజు, ఎంఆర్సీ సిబ్బంది. తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వాహనాలు తీసుకున్న జిల్లాలోని లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగ రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం పెన్నారు భవన్లో లబ్ధిదారులతో కలిసి ఆయన మాట్లాడుతూ 2017- 18 సంవత్సరములులో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్ఎఫ్డిసి పథకం ద్వార లబ్ధి పొందిన వాహనల బ్ధిదారులకు ఉపాధి అవకాశాలు లేక , షూరిటీ బడిన ఉద్యోగస్తులు జీతాలు నుండి డబ్బులు రికవరీ చేయ డంతో అటు ఉద్యోగస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులు డబ్బులు కట్టలేని దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన వాహనాలను అద్దెకు తీసుకొని వారికి ఉపాధి కల్పించి తద్వారా వచ్చే డబ్బుని రికవరీ చేసుకొని , వారికి విముక్తి కలిగించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కురుగుంట ఈశ్వరయ్య ,గంగాధర్ పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదును సీరియస్‌గా తీసుకోండి

**- టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన..**
**- నియోజకవర్గంలో 53వేలు దాటిన సభ్యత్వాల నమోదు..**



**రామగిరి మేజర్ న్యూస్:** సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పార్టీ శ్రేణులకు సూచించారు. కనగానపల్లి మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. రాప్తాడు నియోజకవర్గంలో మండలాల వారిగా సభ్యత్వ నమోదు వివరాలను కార్యకర్తలకు తెలియజేశారు. రాప్తాడు మండలంలో 12వేల 738, అనంతపురం రూరల్ - 10వేల 766, ఆత్మకూరు - 9వేల 072, కనగానపల్లి- 7వేల 799, రామగిరి -7వేల 404, చెన్నేకొత్తపల్లి మండలంలో 5వేల 876 మంది సభ్యత్వ నమోదు చేయించుకున్నట్టు చెప్పారు. మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 53వేల 7వందలకు పైగా సభ్యత్వ నమోదైందన్నారు. ఇప్పటి వరకు అంతా బాగా కష్టపడి పని చేశారని.. అయితే ఇంకా కొన్ని గ్రామాల్లో సభ్యత్వ నమోదు చాలా తక్కువగా ఉందన్నారు. సభ్యత్వ నమోదు చేయించుకోవడం వలన కలిగే ప్రయోజనాలు చాలా మందికి తెలియడం లేదని.. దీనిపై అవగాహన కల్పించే బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తల దేనన్నారు. కేవలం వంద రూపాయలు చెల్లిస్తే.. రెండేళ్ల పాటు బీమా సౌకర్యం ఉంటుందని.. అలాగే దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే మట్టి ఖర్చులకు 10వేలు, పిల్లలకు చదువులకు, ఉద్యోగాలకు సహకారం వంటి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉంటే.. వారికి ఉండే గుర్తింపు వేరుగా ఉంటుందన్నారు. ఈ విషయాలన్నీ గ్రామాల్లో వివరించి.. నియోజకవర్గంలో కనగానపల్లి మండలాన్ని అగ్ర స్థానంలో ఉండేలా చూసుకోవాలని సునీత సూచించారు.

# వికలాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

**-ఎంఈఓ శ్రీనివాసులు...**
**-అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ..**



**రామగిరి మేజర్ న్యూస్:** వికలాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మండలంలోని భవిత కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వారి తల్లిదండ్రులు రామగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ప్రత్యేక అవసరాలు గల ఉపాధ్యాయులు బాలరాజు, రవి కుమార్, రాధా ,రేణుక, ఎంఆర్సి సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. వికలాంగులు వైకల్యాన్ని ఎదుర్కోవాలని నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. రామగిరి లోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో కలిసి కేకును కట్ చేసి అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిప చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ప్రత్యేక అవసరాలు గల ఉపాధ్యాయులు రవికుమార్ బాలరాజు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉన్న సదుపాయాలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది రాజు ,ఆజాద్, సిఆర్పిలు ముత్యాలప్ప , గాయత్రి లక్ష్మీనారాయణ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించండి

**- ఆర్డిఓ మహేష్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలను పగడ్బందీగా పటిష్టంగా నిర్వహించాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో డివిజన్ పరిధిలోని ఏడు మండలాల ఎన్నికల అధికారులకు, ఉప ఎన్నికల అధికారులకు, పోలింగ్ అధికారులు, సహాయక అధికారులు ఎన్నికల నిర్వహణపై ఒకరోజు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులలో ఆర్డీవో తో పాటు ఇరిగేషన్ డియి. మహేశ్వర్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ - గురు ప్రసాద్ లు పాల్గొన్నారు. అనంతరం ఆర్డిఓ మహేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని 46 నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంసిద్ధం కావాలని తెలిపారు. ఎన్నికల విషయంలో పగడ్బందీగా అందరూ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. . ఎన్నికల తేదీలు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రచురించబడుతుందని తెలిపారు. ఎన్నికల్లో పోటీదారుడు ఆ ప్రాదేశిక నియోజకవర్గం ఓటర్ అయి ఉండాలని, 18 సంవత్సరాలు వయసు ఉండాలని, ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండరాదని, ఏదేని చట్టబద్ధమైన హోదా కలిగి ఉండకూడదని, క్రిమినల్ చట్టాల ప్రకారం దోసి అయి ఉండకూడదని, నీటి శిస్తూ ఎగవేత దారుడు అయి ఉండరాదని, దివాలా తీసి ఉండకూడదని తెలిపారు. ఆశావాహు అభ్యర్థులు సమర్పించిన నామినేషన్లను పరిశీలన చేయాలని తెలిపారు. తదుపరి మరిన్ని వివరాలను తెలియపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఏడు మండలాల నుండి 600 మంది శిక్షార్తులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి జన్మదిన వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని చల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి రామకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఆయన అభిమానులు స్నేహితులు పాత్రికేయులు నాయకులు కార్యకర్తలు మహిళలు ఆయన జన్మదిన వేడుకలను తెలియజేసి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆశీస్సులను శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తమకు జన్మదిన తెలిపిన ప్రతి ఒక్కరికి మేజర్ న్యూస్ ద్వారా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థుల సైకాలజీబట్టి విద్యనందించాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** విద్యార్థులు సైకాలజీ బట్టి విద్యను అందించాల్సి నబాధ్యత మనపై ఉందని ఎంఈఓ-2 గోపాల్నాయక్ పేర్కొన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని లక్ష్మీచెన్నకేశవపురంలోని భవిత కేంద్రంలో మ ంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... విద్యార్థులకు ప్రతి వారం రెండు రోజులు ఫిజియో థెరపీచేయించాలన్నారు. వీటిపై తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. భవిత కేంద్రంలోని పిల్లలపట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు. ఈ ఏడాది 10వతరగతిలో ఉత్తీర్ణులైన ఇద్దరు విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగప్ప, బాలుర ఉన్నత పాఠశాల ఎడ్యుకేషన్ అసిస్టెంట్ శ్రీలత, ఐఈఆర్టీలు సరస్వతి, మల్లికార్జున పాల్గొన్నారు.

## రూ. 4 కోట్లతో బత్తలపల్లి శుభ్రత

**-భూగర్భ డ్రైనేజీకి ప్రతిపాదన**



**బత్తలపల్లి మేజర్ న్యూస్** బత్తలపల్లిలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపినట్లు ఈవోఆర్డీ క్రిష్టప్ప తెలిపారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శి నారాయస్వామితో కలిసి పరిశీలించారు. బత్తలపల్లికి చెందిన జాంపుల అప్పస్వామి మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వినతి పత్రం ఇవ్వడంతో ఆయన స్పందించి వెంటనే స్థానిక అధికారులను ఆదేశించారు. అధికారులు బత్తలపల్లి పట్టణంలో పరిశీలించి రూ. 4కోట్లు ఖర్చవుతుందని ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు తెలిపారు. జంపుల అప్ప స్వామి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా బత్తలపల్లి శుభ్రంగా మారుతుందని మురుగునీటి సమస్య శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లయితే బత్తలపల్లి ప్రజలు ఎంతో సంతోషిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జాంపుల అప్పస్వామి, పల్లపోతుల శ్రీరాములు ఉన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్:** మండలంలోని భవిత కేంద్రం నుందు దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భవిత కేంద్రం నుండి గ్రామ పరిసరాలు బస్టాండ్ ప్రాంతానికి ర్యాలీ నిర్వహించి ,అనంతరం భవిత సెంటర్ నందు మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఉద్దేశించి మండల విద్యాధికారి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక పిల్లలను సమానంగా చూసుకోవాలి, ఫిజియో థెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ప్రభుత్వం నుంచి వీరికి రవాణా అవసరాల నిమిత్తం ఏడాదికి 3వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతా లో జమ చేశారు మండల విద్యాధికారి తెలిపారు. అనంతరం కేక్ కటింగ్, బహుమతుల ప్రధానం, స్వీట్స్, భోజనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల ఉపాధ్యాయులు వెంకట లక్ష్మి, నాగేంద్ర, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయనిర్మల ,ఉపాధ్యాయిని శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలు ముఖ్యం కాదు..మానవత్వం ముఖ్యం

**- ఆర్కే తనయులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల తేదేపా తెలుగు యువత అధ్యక్షుడు కోతుల ప్రసాద్ ఇటివల జరిగిన రోడ్డు ప్రమాదానికి గురీ అయ్యి, తన కాలుకి చికిత్స చేయింకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న ప్రసాద్ ఇంటి వద్దకు వెళ్లి మండల వైసిపి నాయకులు, ఆర్కేఎఫ్ఎంఎయ్ అధినేత రమాకాంత్ రెడ్డి కుమారులు పార్థసారథిరెడ్డి, యశ్వంత్ రెడ్డిలతో పాటు వేణులూ ప్రసాద్ ను పరామర్శించారు. ఈ సందర్భంగ పార్థసారథిరెడ్డి, యశ్వంత్ రెడ్డిలు ప్రసాద్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం బాగా చూసుకోవాలని, దేవుడి దయ వల్ల, మీ అమ్మానాన్నలు పెద్దల దీవెనలవలన పెద్ద గండం నుండి బయట పడ్డావని, పార్టీలు వ్యక్తిగతం, మానవత్వం ముఖ్యమన్నారు. తనకి ఏ అవసరమైన అత్యవసర క్షణమైన తమని వెంటనే సంప్రదించాలని చెప్పి మనో ధైర్యం కల్పించారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్రతి మనిషి మానవత్వంతో దివ్యాంగులకు చేయూతనిచ్చి సోదర భావంతో చూడాలని ప్రధానోపాధ్యాయుడు గిరి స్వామి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రత్న, మహమ్మద్ షరీఫ్, మహిళా పోలీస్ నాగలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యల కోసం కృషి చేస్తా

**- రాష్ట్ర ట్రెజరీ, అకౌంట్స్ ఆఫీసర్ మోహన్ రావు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని రాష్ట్ర ట్రెజరీ అకౌంట్స్ ఆఫీసర్ మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఉప ఖజానా కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విశ్రాంతి ఉద్యోగులతో కొన్ని అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం విశ్రాంతి ఉద్యోగులు సంఘం అధ్యక్షులు చలపతి తో పాటు సభ్యులు ఘనంగా సన్మానించారు.

# ఈ పంట నమోదు తప్పనిసరి : ఏవో

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** రబీలో సాగు చేస్తున్న పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరి అని వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పెడబల్లి ( నల్లగుట్ట పల్లి తండా ), పి కొత్తపల్లి ( అలుగుండువారి పల్లి) గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లగుంటపల్లి తండాలో 4 ఎకరాలు వేరుశనగ పంట సాగు చేసిన బొజ్జమ్మ పొలాన్ని సందర్శించి వేరుశనగ పంటలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. పంట పూత దశలో ఉన్నందున ఎకరానికి 200 కిలోల జిప్సం చల్లి రెండవ తవ్వకం జరుపుకోవాలని తెలిపారు. అలాగే రసం పీల్చే పురు గులు, ఆకుముడత పురుగు, పొగాకు లద్ద పురుగు నివారణకు ల్యామడా సైహేలోత్రిన్ 2 మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని వివరించారు. అలాగే న్యానో యూరియా ట్రైకోడెర్మా విరిడి ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది. అలాగే రైతులకు



ఖరీఫ్ 2024 సంబంధించి పంట నష్టపోయిన రైతుల నివేదికను ప్రభుత్వానికి పంపించమని తెలియజేశారు. రబీలో పంటలు సాగు చేస్తున్న రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించవలసిందిగా తెలియజేశారు. అలాగే రబి లో సంబంధించి సాగు చేస్తున్న ప్రతి పంటను పంట నమోదు చేయించుకోవాల్సిందిగా వివరించారు.

## భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



కదిరి, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని భవితకేంద్రం నుందు దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. మండల ఎంఈఓలు చెన్నకృష్ణ, ఓబుల రెడ్డి పాల్గొన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రత్యేక పిల్లలను సమానంగా చూసుకోవాలి, చాలా మంది దివ్యాంగులు కూడా ఎంతో అభివృ ద్ధి చెందుతున్నారు. ఉన్నత పదవులు పొందారు. ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా అందే విద్యను, అవసరాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల పథకాలను ఉపయోగించుకోవాలి అని తెలియజేశారు. అనంతరం బహుమతుల ప్రధానం, స్వీట్స్, అందించడం జరిగింది. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటా చలం, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వేంకటేశ్వర ప్రసాద్, ప్రశాంత్, భవిత సెంటర్ ఉపాధ్యాయులు అన్వేష్, సౌజన్య , షకీలా, రామ్ నాయక్ లు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని రాగే లింగనపల్లి గ్రామంలో నాయి బ్రాహ్మణ కులానికి చెందిన ముత్యాలప్ప కుమారుడు జయన్న (56)అనే వ్యక్తి చేసిన అప్పులను ఎలా తీర్చాలనే భయంతో మంగళవారం తన ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్సై వీరేష్ తెలిపారు. మృతుడు జయన్న తన అవసరాలకు సుమారు 4లక్షల రూపాయల వరకు అప్పులు చేశాడని, తనకు ఎలాంటి ఆదాయం గాని సంపాదన గాని లేకపోవడంతో చేసిన అప్పులు తీర్చే దారి లేక ఇంట్లోని కుటుంబీకులు కూడా సహకారం లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది తన ఇంటిలోని పైకప్పుకు ఉన్న ఇనుప పైపు కు తన పంచతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు కుమారుడు ఫిర్యాదు లో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరేష్ తెలిపారు.

## ప్రతి రైతన్న పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి : ఎఓ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల వ్యాప్తంగా రబీ కింద పంటలు సాగు చేసిన రైతన్నలు తమ పంటలను పంటనమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు. మండలంలోని తరిమెల గ్రామంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులందరు మంగళవారం నుండి రబీ 2024-25 సీజను నందు సాగు చేసిన పంటల నమోదు మీ గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల సిబ్బంది చేత తప్పనిసరిగా నమోదు చేయించు కోవాలన్నారు.పంటనమోదు చేయించుకుంటేనే ప్రభుత్వం అందించే పథకాలకు రైతులు అర్హులు అవతారని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో తరిమెల ఎంపీఈఓ ఆదినారాయణ,పలువురు రైతులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన పోలీసులకు సన్మానం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులు బదిలీపై వెళ్లడంతో వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై వలి భాష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వగ్రామానికి సుదూర ప్రాంతం జిల్లాల సరిహద్దు మండలం కావడంతో మొదట్లో ఎందుకు వచ్చామా అనే భావన ఉండేది కాలం జరిగే కొద్దీ ఈ మండలాన్ని వదిలి పోతున్నామా అనే బాధ ఉంది అని స్టేషన్ నుంచి బదిలీ అయిన కానిస్టేబుల్ తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా బదిలీ అనేది ఉద్యోగికి సర్వ సాధారణం కాబట్టి ఎక్కడికి వెళ్ళినా మండలాన్ని మరిచి పోలేమని పలువురు కానిస్టేబుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీజీబీ బ్యాంక్ హెడ్ ఆఫీస్‌ను అమరావతికి మార్చడం విరమించుకోవాలి.. ఆర్‌సిపి

నల్లమాడ, మేజర్ న్యూస్: రాయలసీమ జిల్లాల్లో కడపలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ హెడ్ ఆఫీస్ ను ఆంధ్ర ప్రదేశ్ విజయవాడ అమరావతి చిక్కి మార్చాలనుకోవడం విరమించుకోవాలని ప్రభుత్వానికి రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు మంగళవారం నల్ల మాడ తహసిల్దార్ రంగనాయకులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో కడపలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ హెడ్ ఆఫీస్ ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందని, ప్రస్తుతం ఆ బ్యాంకు హెడ్ ఆఫీస్ లో రాజధాని అమరావతికి మార్చాలి అనుకోవడం సరియైన పద్ధతి కాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ హెడ్ ఆఫీస్ ను రాయలసీమ జిల్లాలోని కొనసాగించాలని ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తామని తహశీల్దార్ రంగనాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మగ్గం చంద్ర, శ్రీనివాసులు, రాజు, అశోక్ తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమవ్వాలనేదే మంత్రి ధ్యేయం

**– నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్**



తాడిమర్రి మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజకవర్గం లోని ప్రజల సమస్యలు పరిష్కరించడమే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ధ్యేయమని మంత్రి కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు. ధర్మవరం ఎమ్మెల్యే ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మంగళవారం తాడిమర్రి మండల కేంద్రంలోని సచివాలయములో "గ్రీవెన్స్ డే" కార్యక్రమం సచివాలయ సిబ్బందితో కలిసి మంత్రి కార్యాలయ సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దుండగులపై చర్యలు తీసుకోవాలి

**– టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్**



పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని జీ కొట్టాల గ్రామంలో రైతు సుదర్శన్ గడ్డివాములు దగ్ధం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. అలాగే మండలంలోని అక్కజాంపల్లి గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు జంగం వెంకటస్వామి మృతి చెందడంతో నివాళుర్పించారు. మృతుని కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వెంకటశివుడుయాదవ్ తో పాటు సోమ నాథ్ రెడ్డి. జంగంశంకర్, జంగం రమేష్, ఓబుళయ్య, రామాంజనేయులు, అరుణ్ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

గుడిబండ మండలం న్యూస్:పట్టణంలోని లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమానికి మండల పరిధిలో గల దివ్యాంగుల తల్లిదండ్రులు హెడ్మాస్టర్ గోవిందప్ప తో పాటు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీడీవో గంగాధర్ పాల్గొన్నారు, అనంతరం శ్రీకాంత్ రెడ్డి వీరేందర్ రెడ్డి,చారిటబుల్ సర్వీసెస్ పేరు మీద పి,డి సాయి కృష్ణ దివ్యాంగులకు చలికాలం దుస్తులు ఇతర అత్యవసర వస్తువులు అందించారు.



## పల్లవి మండల సమాఖ్య సమావేశం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రం లోని పల్లవి మండలి సమాఖ్య కార్యాలయం నందు మంగళవారం క్లస్టర్ సమావేశం అధ్యక్షురాలు అధ్యక్ష తన నిర్వహించగా.. ప్రాజెక్టు డైరెక్టర్ కే ఎన్ నరసయ్య హాజరయ్యారు. సమావేశంలో పరిచయాలు, హాజరు మొబైల్ బుక్ కీపింగ్, గ్రామైఖ్య సంఘాల పనితీరు, సి ఐ ఎఫ్ రికవరీ, శ్రీనిధి, ఉన్నతి రికవరీ రుణాల మంజూరు, బ్యాంకు లింకేజీ తదితరాలపై సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో డిపి ఎం ఎల్ హెచ్ రామ్మోహన్, ఏసీ రవీంద్ర, ఏటీఎం రమణమ్మ, రాజశేఖర్, లలిత, ఏసీలు, ఎం ఎస్ ఏ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాగ్రతలు తప్పనిసరి



తాడిమర్రి మేజర్ న్యూస్: తాడిమర్రి గ్రామంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు గోవర్ధన్ నాయుడు తన సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వర్షాకాలంలో ప్రబలె వ్యాధులు వాటికీ తీసుకోవాల్సిన జాగ్రతలు ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు వ్యాధులపై మందులు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైద్యురాలు హరిత సిబ్బంది హర్షవర్ధన్ జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే రాజును కలిసిన ఏమ్మార్పీఎస్ ఓబులేష్



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును శింగనమల మండల ఎంఆర్పీయఎస్ నాయకుల ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం మడకశిర ఎమ్మెల్యే మరియు టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజును ఎంఆర్పీయఎస్ జిల్లా కార్యదర్శి మొండి పోగుల ఓబులేష్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీయఎస్ నాయకులు చంద్ర,శింగనమల మండల టిడిపి నాయకులు పెద్ద నాగమణి, బోయ చిన్న అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలపై అధికారులకు అవగాహన



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం సాగునీటి సంఘాల ఎన్నికలపై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇరిగేషన్ డి. ఈ బయప్ప, తహసిల్దార్ శోభా సువర్ణమ్మ, ఎంపీడీవో పూల రెడ్డప్ప హాజరై మండల వ్యాప్తంగా సాగునీటి సంఘాలకు ఎన్నికల కోసం అధికారులకు అవగాహన కలిగి ఎన్నికల నిబంధనలు పాటించాల్సిన పద్ధతులు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మల్లికార్జునరావు, ఏవో శ్రీహరి నాయక్, ఏపీవో మరియమ్మ ఏబీఎన్ జయంతి, ఆర్డబ్ల్యూఎస్ రమ ణారెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రహదారి-44పై బ్లాక్ స్పాట్స్‌ను పరిశీలించిన ఎస్పీ

**- రాప్తాడు జంక్షన్ నుండీ వడియంపేట వరకు విజిట్ చేసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు**

**- జాతీయ రహదారిపై డ్రోన్లు ఆపరేట్ చేసి ప్రమాదాలకు కారణాలపై చూయించిన జిల్లా ఎస్పీ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి-44పై బ్లాక్ స్పాట్స్ ను జిల్లా ఎస్పీ పి.జగదీష్ NHAI ఆర్టీఏ అధికారులతో కలిసి ఈరోజు పరిశీలించారు. బ్లాక్ స్పాట్ ప్రాంతాలైన రాప్తాడు జంక్షన్, అయ్యవారిపల్లి క్రాస్, కక్కలపల్లి క్రాస్, తపోవనం కూడళి, శిల్పారామం సమీపంలోని బ్రిడ్జి, నారాయణ కళాశాల కూడళ్లలో పర్యటించారు. ఆయా ప్రాంతాలలో అప్పుడప్పుడు జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు కారణాలను సమీక్షించారు. అంతేకాకుండా... జాతీయ రహదారిపై డ్రోన్లు ఆపరేట్ చేసి ప్రమాదాలకు కారణాలపై జిల్లా ఎస్పీ చూపించారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రించాలంటే ఎలాంటి పరిష్కారాలు, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలో పలు సూచనలు చేశారు. అయ్యవారిపల్లి క్రాస్ వద్ద సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని... అయ్యవారిపల్లి క్రాస్ నుండీ రాప్తాడు వరకు హైవేపై ఉన్న మీడియన్స్ క్లోజ్ చేసి వాటి స్థానాన ఐరన్ బ్యారికేడింగ్ చేయాలని సూచించారు. దీనివల్ల ద్విచక్ర వాహనదారులు హైవేపై రోడ్డు దాటకుండా వీలుంటుందన్నారు. తపోవనం కూడళి వద్ద సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, క్యాట్ ఐ స్, లైటింగ్, రంబుల్ స్ట్రిప్స్



ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు డి.టి.సి వీరరాజు, అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశులు, సి.ఐ లు వెంకటేష్ నాయక్, శ్రీహర్ష, శేఖర్, రఘుప్రసాద్, తదితరులు వెళ్లారు.

# విద్యుత్తు కొనుగోలు ఒప్పందంలో బిజెపిపై దుష్ప్రచారం తగదు

**- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి**

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : దేశంలోని వివిధ రాష్ట్రాలలో జరిగిన విద్యుత్తు కొనుగోలు ఒప్పందానికి సంబంధించి ఎటువంటి విచారణ జరిపించిన భారతీయ జనతా పార్టీకి వచ్చిన అభ్యంతరం ఏమీ లేదని కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

పుట్టపర్తిలో ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలలో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందానికి సంబంధించి భారతీయ జనతా పార్టీకి ఎటువంటి



సంబంధమూ లేదన్నారు. ముఖ్యంగా బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ ఇటువంటి ఒప్పందాలు జరగలేదన్నారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఒక రాజకీయ నిరుద్యోగి అని ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వంలో మద్దతుగా ఉన్న మన రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ను మద్దతు ఇవ్వాలని కోరడం ఆమె అవగాహన రహిత్యానికి నిదర్శనం అన్నారు.

విద్యుత్ కొనుగోలు ఒప్పందానికి సంబంధిం చి విచారణ జరిపించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆరా తీస్తోందని విచారణ సమయంలో గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం, విద్యుత్ సంస్థలు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. దేశంలోని ఎన్డీఏ కూటమికి రాష్ట్రంలోని కూటమికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మాత్రమే లక్ష్యమని స్పష్టం చేశారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి భారీ ఎత్తున చేరికలు

**- ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

బుక్కరాయసముద్రంమేజర్ న్యూస్ : మండలం పరిధిలోని సిద్దరాంపురం గ్రామంలో వైసిపి



నుంచి 100 కుటుం బాలు టిడిపి పార్టీలోకి చేరారు. నగరంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు సాధనంగా కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే నిదర్శనమని అభివృద్ధి పట్ల ఆకర్షితులై వైసీపీ నుంచి టిడిపిలోకి చేరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగనమల టిడిపి టూ మెన్ కమిటీ సభ్యులు ఆలం నరస నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి రామలింగారెడ్డి, మండల కన్వీనర్ అశోక్ కుమార్, పసుపుల శ్రీరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్లకు మౌలిక వసతులు త్వరగా చేపట్టండి

**- ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి**



తాడిపత్రి మేజర్ న్యూస్: టిడ్కో ఇళ్లకు మిగిలిన మౌలిక వసతులు త్వరగా చేపట్టాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన తాడిపత్రి మండల పరిధిలోని ఆర్డిటి కాలనీలో మంగళవారం పర్యటించారు. కాలనీలో ఉన్న టిడ్కో ఇళ్ళని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ టిడ్కోఇళ్లను లబ్ధిదారులకు అందజేయడానికి త్వరగా మిగిలిన పనులు పూర్తి చేయాలన్నారు. విద్యుత్, డ్రైనేజీ, నీరు, రోడ్లు వంటి మౌలిక వసతులను నాణ్యత లోపం లేకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులు కొత్త ఇంటి కోసం ఎదురుచూస్తున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో గృహ నిర్మాణ పథకాన్ని ప్రారంభించి90 శాతం పనులు పూర్తి చేసింది.2019లో అధికారంలోకి వచ్చిన జగన్ .. టిడ్కో ఇళ్ల నిర్మాణం మిగిలిన 10 శాతం టిడ్కో ఇళ్లను పూర్తి చేస్తే ఆ క్రెడిట్ చంద్రబాబు కు దక్కుతుందనే భయంతో రాష్ట్రంలో పనులు ఆపేశారు అన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు స్వాగతించారని టిడ్కో ఇళ్లను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ, హౌసింగ్ అధికారులు, జనసేననాయకులు కదిరి శ్రీకాంత్ రెడ్డి, మరియు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారిణిని అభినందించిన ఎమ్మెల్యే

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఇటీవల ఆంధ్ర 15 క్రికెట్ పోటీలలో రాష్ట్ర జట్టుకు ఎంపి క జాతీయ స్థాయిలో బిసిసిఐ నిర్వహించిన క్రికెట్ పోటీల్లో కదిరి క్రీడాకారిణి తేజస్విని రాణించడంపై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



అభినందించారు. కదిరి క్రికెట్ అభివృద్ధి క్రికెట్ సంఘం సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. నా చెల్లెలు కుడి చేతి మీడియం పేస్ట్ బౌలర్ అయిన చేసుకొని మహారాష్ట్ర పై రెండు వికెట్లు మేఘాలయతో నాలుగు వికెట్లు ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పుదిచ్చేరి పై రెండు వికెట్లు చొప్పున మొత్తం 11 తీసినట్లు క్రికెట్ కోచ్ నజీర్ తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు క్రికెట్ కమిటీ సభ్యులు పవన్ కుమార్ రెడ్డి హరి, ప్రసాద్ రెడ్డి, ఖాజాపీర్, ముబారక్, ఎల్లప్ప హర్ష, మాజీ రంజీ క్రీడాకారులు షాబుద్దీన్, సిరాజ్ కోరడంతో పాటు విద్యార్థిని తేజస్వినికి అభినందించారు

## హిందూ శంఖారావం మహా సభను జయప్రదం చేయండి

తనకల్లు, మేజర్ న్యూస్ :విశ్వహిందూ పరిషత్ ఆధ్వ ర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆర్ఎస్ఎస్ సభ్యులు రవిచంద్ర నాయుడు మాట్లాడుతూ జనవరి 5న విజయవాడలో నిర్వహించే హిందూ శంఖారావం మహా సభకు హిందువులందరూ లక్షలాదిగా తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మహాసభ కరపత్రాలను వివిధ క్షేత్రాలకు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు రవిచంద్ర నాయుడు, శివప్రకాష్ విశ్వహిందూ పరిషత్ సభ్యులు రామచంద్ర వీర ప్రసాద్, బిజెపి నాయకులు సురేష్ గోపి, నరేష్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్య క్షులు లచ్చుప్ప, వెంకటేష్, భార్గవ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు

## లేపాక్షి ఆలయంలో స్కానర్లు ఏర్పాటు

లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షిలోని వీరభద్రస్వామి దేవాలయంలో ఆలయ కమిటి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో మంగళవారం స్కానర్లను ఏర్పాటు చేశారు. ఆలయంకు వచ్చే కొంతమంది భక్తులు నగదు రహిత లావాదేవిలకు అలవాటు వున్నందున స్కానర్ల ద్వారా హుండీలకు కానుకలు వేయడం జరుగుతుందన్నారు. దీంతో ఆలయంకు కొంత ఆదాయం వచ్చే అవకాశం వుందన్నారు. అంతేకాకుం




డా ఆలయంకు వచ్చిన భక్తులు అమ్మవారికి 484 చీరలు, వీరభద్రస్వాముల వారికి 197 పంచెలు సమర్పించుకున్నారు. వీటిని వేలం వేయడమా లేక పేదలకు ఇవ్వడమా అనే విషయాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నరసింహమూర్తి, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాల తనిఖీ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపల్ పరిధిలోని 13, 14వ వార్డుల సచివాలయాలను మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బంది యొక్క అటెండెన్స్, మూమెంట్ రిజిస్టర్ చూసి లేని సిబ్బందిపై ఆరా తీసి సచివాలయంలో ఫిర్యాదు బుక్ మైంటైన్ చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదును రిజిస్టర్ చేసి సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు.



# ఉపాధ్యాయులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



**సోమందేపల్లి మేజర్ న్యూస్ :** పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థి ప్రతి ఉపాధ్యాయుడు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం జడ్పీ హైస్కూల్ విద్యార్థినీలతో సమావేశం అయ్యారు. డియస్పి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగ విద్యార్థిణీలకు పలు సూచనలు, సలహాలు ఇస్తు, ప్రతి ఆడపిల్ల ఓ ఝూన్సీ రాణి లా, ప్రతి యువతి రాణి రుద్రమ్మ అవ్వాలన్నారు. నేటి కాలంలో ప్రభుత్వం, పోలీసులు సమాజ సేవకులు ఎంత జాగ్రత్త తీసుకున్న, ఏదో ఓ చోట ఆడపిల్లల పై, మహిళల పై, చిన్నారుల పై లైంగిక దాడులు జరుగుతున్నాయని, సమాజంలో మంచివారితో పాటు రాక్షసులు,అసాంఘిక శక్తులు ఉన్నాయని, వారి నుండి ఆపద వస్తే ఆడపిల్ల ఎలా స్పందించాలి. వారి పై ప్రతి దాడి చేసి తమను తాము ఎలా కాపాడుకోవాలీ, ఆపద వస్తే వెంటనే స్పందించి తమ వారికి లేదా పోలీసులకు సమాచారం ఎలా ఇవ్వాలనే వాటిపై అవగాహన కల్పించారు. అంతేకాకుండ ఆడ పిల్లల పై అనుచిత వ్యక్తులు చేసే గుడ్ టచ్ ఏది, బ్యాడ్ టచ్ ఏదని వివరించారు. మీకు సమస్య అనిపించిన, కష్టం అనిపించిన నిర్మొహమాటంగ తమ తల్లిదండ్రులకు, లేదా ఉపాధ్యాయినీల దృష్టికి ఆ సమస్య తీసుకెళ్ళాలని, రాబోయే కాలానికి సృష్టికర్తలు మీరు అని విద్యార్థినీలలో స్ఫూర్తి నింపారు. వీటన్నిటికీ ఉదాహరణగా కర్ణాటకలోని ఆమదాల గొంది పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఇంటర్వెల్ వెళ్లడంతో వారి మామ అతన్ని తీసుకువెళ్లి పావగడ ప్రాంతంలో హతమార్చారని అందుకోసమే ఇలాంటి సంఘటనలు ఎక్కడా జరగకుండా తమను తాము రక్షించు కొంటూ తమకు జరిగిన అన్యాయంపై వెంటనే ఉపాధ్యాయులకు పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో యస్ ఐ రమేష్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

### -బిజేపి నాయకులు



**పుట్లూరు(శింగనమల),మేజర్ న్యూస్ :** శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి బిజేపి శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి రైతాంగ సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా కుందూ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూశింగనమల నియోజకవర్గ రైతులు రబీ సీజన్ కింద వివిధ పంటలు సాగు చేశారన్నారు.గత కొద్దిరోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పంటలు కుళ్ళిపోతున్నాయని తెలియజేశారు. శనగ పంటలు కుళ్ళిపోతున్నాయని తెలిపారు. వేరుశనగ, టమోటా, ఉద్ది ,కంది, పెసర , మినుము పంటలు వాతావరణ ప్రభావం వలన అధిక క్రిమి సంహారక మందులు వాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.దీంతో రైతులకు పెట్టుబడులు పెరిగి మోయలేని భారంగా మారిందని అన్నారు.రబీ పంటలకు రాష్ట్ర ప్రభుత్వమే ఇన్సూరెన్స్ రెవన్యువల్ చేసి అన్ని పంటలకు ఇన్సూరెన్స్ వర్తింప చేయాలని తెలియజేశారు. నియోజకవర్గంలోని పేదలకు ఇంటి పట్టాలు కేటాయించి వారికి పక్కాగృహాలు మంజూరు చేయాలని కోరారు. పుట్లూరు మండలంలోని జెడ్పీహెచ్ స్కూల్ ,మోడల్ స్కూల్ ,కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాలలకు వెళ్ళే ప్రధాన రహదారి నిర్మించాలని కోరారు. హెచ్ఎల్ సీ కెనాల్ మీద ఉన్న బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. నార్పల మండలంలోని బొందలవాడ బైపాస్ మార్గంలోని గూగుడు దారిలో ఉన్న హెచ్ ఎల్ సి కాలువ బ్రిడ్జిని డబుల్ బ్రిడ్జిగా నిర్మాణం చేపట్టాలనిని ఎమ్మెల్యే కు బిజేపి పార్టీ నాయకులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల ఉపాధ్యక్షుడు రామిరెడ్డి, నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రామ శేఖర్ రెడ్డి,ములి హరినాథ్ రెడ్డి, బొంత రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశ సైనికులను వదలని సైబర్ నేరగాళ్లు

## - సైనికుని ఖాతా నుండి రూ.6.79లక్షలు దొంగలించిన వైనం





పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో సైబర్ క్రైమ్ నేరగాళ్లపై సిఆర్పిఎఫ్ జవాన్ భార్య ప్రమీల భాయ్ ఫిర్యాదు చేశారు. పెనుగొండ మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ నాయక్ పంజాబ్లోని సిఆర్పిఎఫ్ జవాన్ గా విధులు నిర్వహిస్తున్నారు. దీపావళి పండుగకు ఇంటికి వచ్చిన సైనికుడు మీ ఫోనుకు పది రూపాయలు రీఛార్జ్ చేసుకోవాలంటూ సైబర్ నేరగాళ్లు ఫోన్ చేయడంతో తన ఫోన్ రీఛార్జ్ కోసం ఒక లింకును పంపుతున్నామని లింకు ద్వారా చేసుకోవాలంటూ సైబర్ నేరగాళ్లు సైనికుని బుట్టలో వేసుకున్నారు. ఆ క్రమంలో వారు పంపిన లింకు క్లిక్ చేయడంతో అకౌంట్లో ఉన్న 6 లక్షల 79 వేల రూపాయలను సైబర్ నేరగాళ్లు దొంగలించారు. ఈ విషయాన్ని వారం రోజుల తర్వాత గుర్తించిన సైనికుడు తన భార్యకు ద్వారా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పెనుగొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన స్పందించలేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న జవాన్ కుటుంబం. తమ కేసును త్వరగా ఛేదించి తమకు న్యాయం చేయాలంటూ పుట్టపర్తి స్పందనలో బాధితుని భార్య జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. తన భర్త మూడు సంవత్సరాల నుండి కూడబెట్టుకున్న డబ్బులు ఇలా మోసం చేసి దొంగలించారని, తమకు న్యాయం చేయాలని తమ ఇల్లు గడపడం చాలా కష్టంగా ఉందని ఎలాగైనా పోలీసులు న్యాయం చేసి ఆదుకోవాలంటూ బాధితునీ భార్య జిల్లా ఎస్పీ కి వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సైబర్ డిపార్ట్మెంట్ అధికారులు విచారణ చేపట్టారని వీరు ద్వారా దొంగలించిన డబ్బు 9 అకౌంట్లోకి చేరవేయడం జరిగిందని వీటిపై విచారణ కొనసాగుతుందని త్వరలోనే బాధితులకి న్యాయం చేస్తామని సైనికుని భార్యకు పోలీసులు తెలియజేశారు.

### రమణ మహర్షి

# 145వ జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భగవాన్ రమణ మహర్షి వారి 145వ జయంతి మహోత్సవ వేడుకలు పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపాన వేదం వారి తోటలో ఈనెల 17వ తేదీ మంగళవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ రమణ మహర్షి 20 సంవత్సరములకు ఒక పర్యాయం మాత్రమే ఇటువంటి తిథులు వస్తాయని తెలిపారు. భగవాన్ సేవకు స్పందించి అందరూ సాయం అందించండి అని తెలిపారు. అదేవిధంగా ఈనెల 13వ తేదీ శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు ఆశ్రమమునందు స్వచ్ఛమైన ఆవు నెయ్యితో అరుణాచల మహాదీపోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ దీపం 11 రోజులు పాటు నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు. 17వ తేదీన ఆశ్రమంలో మహాగణపతి పూజ రమణ పూజా కార్యక్రమం అరుణాచల అక్షర మణిమాల భక్తి ప్రవచనాలు ప్రాకారోత్సవాలు జరుగునని తెలిపారు. అనంతరం అన్నప్రసాద సమర్పణ కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో వచ్చి ఈ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## బోర్ వెల్ డ్రైవర్‌కు ఆరు నెలలు జైలు శిక్ష..

## రూ.10,000 జరిమానా

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని కొనతట్టు పల్లి గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి పొలంలో లారీ బోర్ వేసి తిరుగు ప్రయాణంలో డ్రైవర్ నిర్లక్ష్యం వలన కురుబ నాగభూషణకు లారీ గుద్దడంతో అక్కడికక్కడే మరణించగా అతని భార్య కురుబ అంజలి ఫిర్యాదు మేరకు అప్పటి గౌస్ మహమ్మద్ భాష కేసు దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ వేసినారు. ఈ కేసులో గౌరవ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి ఎం బొజ్జప్ప సాక్షుల పూర్వపరాలను పరిశీలించి మంగళవారం బోర్ లారీ డ్రైవర్ పై నేరం రుజువు అయినందున ముద్దాయికి ఆరు నెలలు జైలు శిక్ష రూ.10000లు జరిమానా, జరిమాన కట్టని పక్షంలో అదనంగా ఒక నెల జైలు శిక్ష అని తీర్పు వెలువరించినారని ఎస్సై రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. బాధితుల తరపున ఏపీపీ శ్యామల, కోర్ట్ కానిస్టేబుల్స్ బాబాజాన్ లను జిల్లా ఎస్పీ అభినందించినారు.

## గుండెపోటుతో ముస్లిం మత పెద్ద మృతి



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం ముస్లీం మత పెద్ద ఇలాహి అబ్దుల్ సలాం(60) గుండెపోటుతో మంగళవారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ మృతుని ఇంటికివెళ్లి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు. ముస్లిం సమాజ ఉన్నతి కోసం కృషిచేశారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, నాయకులు చింతలపల్లి మహేశాచౌదరి, అబ్దుల్ మునాఫ్, నాగూర్హుస్సేన్, మారుతిరెడ్డి నడిం మసీద్, అస్లాం, రాళ్లపల్లిషరిఫ్, మాదవరెడ్డి ఉన్నారు.

### చట్టసభల్లో బీసీలకు

# 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

### -బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్

**ధర్మవరం మేజర్ న్యూస్ :** చట్టసభల్లో, అన్ని ప్రభుత్వ రంగసంస్థల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్యాదవ్డిమాండ్చేశారు. ఈ మేరకు ధర్మవరంపట్టణంలోమ ంగళవారం సమావేశం నిర్వహించి ఆ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సద్దాల ఆం జనేయులను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నియామకపత్రాలను అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతిజిల్లాలో బీసీలం రూ ఐకమత్యంగా పోరాటాలు చేసి రాజకీయాలకు అతతంగా ఉద్యమిస్తే బీసీలకు రాజ్యాధికారం సాధించగలరన్నారు. ఏపీలో యుద్ధప్రాతిపదికన జనగణన పూర్తి చేసి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీసంక్షేమసంఘం నాయకులు ఆదినారాయణ, బెస్త వెంకటశివ, నిమ్మల మారుతికుమార్, బిల్లే రామకృష్ణ, వేల్పుల అరవింద్ పాల్గొన్నారు.

# వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను సవరించాలి : ఎస్టియు

**నంబుల పూలకుంట, మేజర్ న్యూస్:** 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహణలో భాగంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సెలవు రోజుల్లో మినహాయించే విధంగా సవరణ చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ తయారు చేసిన వంద రోజుల ప్రణాళిక ను ప్రతి ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 1 నుంచి మార్చి 10 వరకు ఉదయం 9:15 నుంచి సాయంత్రం 4 వరకు తరగతులు నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారని తెలిపారు. శని ఆది సెలవు దినాలలో సైతం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఉన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఉన్న సెలవులు వాడుకోవడంలో పరిమితి విధించి, సెలవు దినాల్లో పనిచేసినందుకు సీసీఎల్ ఇస్తామనడం ఎంతవరకు సమంజసమన్నారు. ఒకవైపు ఉపాధ్యాయులు బోధనేతర పనులతో సతమతమవుతూ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్న వేళ సెలవు రోజుల్లో అదనపు తరగతులు నిర్వహించమనడం అన్యాయమన్నారు. రకరకాల



బోధనేతర పనులతో సిలబస్ పూర్తికాని నేపథ్యంలో అదనపు తరగతుల నిర్వహణ షెడ్యూల్ సవరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించడం వలన విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవుతారని తెలిపారు. విద్యార్థుల సంసిద్ధత, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సెలవు రోజులు మినహాయించి సంక్రాంతి సెలవులు అనంతరం ప్రత్యేక తరగతులు నిర్వహించే విధంగా మార్గదర్శకాలు సవరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు రామాంజులు యాదవ్, జిల్లా కౌన్సిలర్ రమణా నాయక్ మురళి, శివయ్య, సందీప్, గోవర్ధన్ రెడ్డి, రహీం, షఫీ, వెంకటరమణా రెడ్డి, జ్యోతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విందు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఎమ్మెల్యేలు

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని నాయనవారిపల్లి గ్రామంలో మంగళవారం మండల టిడిపి కన్వీనర్ గుత్తా ఆదినారాయణ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,మడకశిర ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి,తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ శాలిని, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి,రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు దేగల కృష్ణమూర్తి,జీసీ బాబు, దాసరి గంగాధర్ ,మారుతీ నాయుడు, చితంబరి దొర,బడదాసరి కుళ్లాయప్ప, చాకలి వెంకటేష్ ,నాయిబ్రాహ్మణ డైరెక్టర్ ఆదినారాయణ



,మాసూల చంద్రమోహన్ ,పట్నం నాగేష్ ,గుర్రం లక్ష్మీనారాయణ, బండి పరుశురాం, చిన్నజలలాపురం సుధాకర్ ,బండమీదపల్లి కాయల రమణ యాదవ్,చంద్రాయుడు,బండి వెంకటనారాయణ , పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ భవనాలు నిర్మించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం పట్టణంలో మైనారిటీ విద్యార్థులకు ప్రభుత్వ భవనాలు నిర్మించాలని ఇన్సాఫ్ నగర మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అనంతపురం సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయంలో మైనారిటీ వింగ్ ఇన్సాఫ్ నగర సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ నగర ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ... గార్లదిన్నెలో ఉన్న మైనార్టీ ఆంగ్ల మాధ్యమ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు సరైన వసతుల లేక నానా కష్టాలు పడుతున్నారన్నారు. చిన్నపాటి గదిలో 70 నుంచి 80 మంది విద్యార్థులు నిద్రిస్తున్నారు. విద్యార్థులు ఒకరిపై ఒకరు పడుకుంటూ తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల ఆరోగ్యం పట్ల ఆవేదన చెందుతున్నారన్నారు . అధికారులు గార్లదిన్నెలో నిరుపయోగంగా ఉన్న ఓ భవనంలో మార్చడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో ఉండాల్సిన ఈ పాఠశాలను గార్లదిన్నెలో పెట్టిన అధికారులు కనీస




సౌకర్యాలు కల్పన చేయకపోవటంతో విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి, అంటువ్యాధులకు గురై నానా ఇబ్బంది పడుతున్నారు. త్వరలో ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఈ విషయం పై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఈ -మెయిల్ ద్వారా మౌలిక వసతులు కూడిన ప్రభుత్వ మైనారిటీ హాస్టల్ భవనాన్ని నిర్మించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అల్లి పిరా , అధ్యక్షులు చాంద్ బాషా, హాజీ వలి, సద్దాం పాల్గొన్నారు .

# రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి.



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ వర్కింగ్ ఆవరణంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సోమవారం రాత్రి రైల్వే స్టేషన్ పార్కింగ్ ఆవరణములో నిద్రించాడని ఉదయం చూస్తే సరికి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు ఆయన ఎక్కడ నుండి వచ్చాడు పేరు వివరాలు తెలియాల్సి ఉంది. పూర్తి వివరాల కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తమై పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాల కొరకు వినతి

తాడిపత్రి మండలం గన్నేవారిపల్లి పంచాయతీ పరిధిలోని జేసీ నాగలక్ష్మమ్మ కాలనీలో ఇప్పటి వరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కాలనీలో ఇందిరమ్మ పథకం -2 కింద సుమారు 310 ఇళ్ల నిర్మాణం జరిగింది. అలాగే గత ప్రభుత్వంలో సుమారు 1500 వరకు పేదలకు ఒక సెంటు స్థలాలు పట్టాలు కొంత మంది ఇళ్ల నిర్మాణం చేసుకున్నారు. చాలా మంది ఇళ్ల నిర్మాణాలు చేసుకుంటున్నారు. కూలి, రోజు వారి పని చేసుకొని జీవించే పేదలు ఎక్కువ మంది నివాసం వుంటున్నారు. ఇక్కడ ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం లేకపోవడం వల్ల కాలనీ వాసులు ఇబ్బందులు పడుతుంన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, శిశువులకు ప్రభుత్వం నుంచి అందించే పౌష్టికాహారం కానీ, అంగన్వాడీ విద్య కానీ లేదు. ఎంతో మంది గర్భిణీలు, శిశువులు ఉన్నా అంగన్వాడీ కేంద్రం లేకపోవడం వల్ల వారికి అందాల్సిన సౌకర్యాలు, పోషఖాహారం లభించడం లేదన్నారు. అలాగే చదువుకోవడానికి పిల్లలకు పాఠశాల లేక ఇబ్బందిగా ఉందన్నారు. సంబదించిన అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో %ఒచీఖజ% రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్ నాయుడు, కాలనీ వాసులు అబ్దుల్, జబిఉల్లా రామకృష్ణ, మంజు, చంద్రకళ పలువురు మహిళలు కాలనీ వాసులు ఉన్నారు.

# దళితులపై వివక్ష చూపిన హోటల్ యజమానిపై ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**– జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దళితులు తన హోటల్లోకి రాకూడదని వివక్ష చూపిన రాయదుర్గం నియోజకవర్గం లోని గుమ్మగట్ట మండలం గోనబావి గ్రామంలో ధర్మ హోటల్ నిర్వహిస్తున్న యజమాని పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నెరమెట్ల ఎల్లన్న మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ధర్మ హోటల్ కు టిఫిన్ చేయడానికి వెళ్లిన దళితులపై వివక్షత చూపడం హేమమైన చర్య అన్నారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న ఇంకా దళితులపై వివక్షత చూపుతూ అంటరాని వారిగా చిత్రీకరిస్తూ లోపలికి రాకుండా అడ్డుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నామని విమర్శించారు. గోనబావి గ్రామంలో ప్రభుత్వ అధికారులు సివిల్ రైట్స్ డే నిర్వహించాలని ఎల్లన్న డిమాండ్ చేశారు.



# పదోన్నతి కల్పనపై ఆ అధికారి అన్యాయం చేశారు..

**– అంగన్వాడి ఆయా గగ్గోలు...**

పుట్టపర్తి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కొత్తచెరువు లోని అంగన్వాడి సెంటర్ రెండు లో పనిచేస్తున్న తనకు పదోన్నతి కల్పించడంలో ఆ అధికారి అన్యాయం చేశారని అంగన్వాడి ఆయా యమున గగ్గోలు పెడుతున్నారు. 2015 నుంచి అంగన్వాడి సెంటర్ నందు తాను ఆయాగా విధులు నిర్వహిస్తున్నానని, నేను విధులు నిర్వహిస్తున్న సెంటర్ లో పనిచేస్తున్న టీచర్ కు సూపర్వైజర్ గా పదోన్నతి లభించడంతో బదిలీ అయిందని, ఆ కేంద్రం నందు పనిచేస్తున్న తనకు పదోన్నతి కల్పిస్తామని పెనుకొండ సిడిపిఓ శాంతి లక్ష్మి, కార్యాలయంలో పనిచేసే సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి నా వద్ద నుంచి విద్యార్హతలతో పాటు అనుభవ పత్రాలు, సర్టిఫికెట్ లు తీసుకున్నారన్నారు. ఆ సమయంలో తాను ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడి కొంతకాలం ఆసుపత్రిలో చికిత్సల కొరకు ఉన్నానని, ఈ విషయాన్ని తన భర్త సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత తాను పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రానికి బుక్కపట్నం మండలంలోని పాముదుర్తికి చెందిన ఓ మహిళకు బాధ్యతలు అప్పగించారన్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, సంబంధిత అధికారులు స్పందించడం లేదన్నారు. తనకు అంగన్వాడీ టీచర్ అయ్యే అన్ని విద్యార్హతలు ఉన్నాయని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. తనకు ప్రమోషన్ రాకుండా కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి అడ్డుకుంటున్నారని, ఈ విషయంలో విచారణ జరిపి న్యాయం చేయాలని యమునా కోరుతున్నారు.



# కార్మికుడు నాగభూషణం కుటుంబాన్ని ఆదుకుంటాం

**– మాజీ మంత్రి పల్లె**

నల్లమాడ, మేజర్ న్యూస్ : సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికుడు నానా బాల నాగభూషణం (46) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందిన విషయం పుట్టపర్తి నియోజకవర్గ మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులతో మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సత్యసాయి తాగునీటి పథకం కార్మికుడు నానాబాల నాగభూషణం మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుడి కుటుంబాన్ని తెలుగుదేశం ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. మాజీ మంత్రి పల్లె వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# విద్యుద్ఘాతానికి యువకుడు మృతి..

పామిడి, మేజర్ న్యూస్:పట్టణంలోని నారాయణస్వామివీధి (సంతమార్కెట్)లో ప్రమాదవశాత్తు విద్యుద్ఘా తానికి గురై వెంకటేష్(24) సోమవారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు... పట్టణంలోని నారాయణస్వామి వీధిలో స్నేహి తులతో కలిసి మాట్లాడుతుండగా వర్షం రావడంతో పక్కనే ఉన్న రేకుల షెడ్డులోకి వెళ్లారు. ప్రమాదవశాత్తు ఆరేకుల షెడ్డుకు విద్యుత్ సరఫరా జరగడంతో పైపుకు ఆనుకొని ఉన్న వెంకటేష్ షాక్కు గురయ్యారు. స్థానికులు గమనించి చర్యలు తీసుకొనేలోపు అపస్మారకస్థితికి చేరుకొని పడిపోయాడు. హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో అప్పటికే మృతి చెందినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. మంగళవారం గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్, సోదరుడు గుమ్మనూరు నారాయణ ఏ డి సి సి మాజీ చైర్మన్ వీర. పామిడి ఆసుపత్రిలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రత్యేక అలంకరణలలో అమ్మవారి దర్శనం



రొళ్ల మేజర్ న్యూస్: మండల పరిధిలోగల రత్నగిరి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన కొల్లాపూరి లక్ష్మీదేవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేకంగా పలు రకాల పుష్పాలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరిగినది అలంకరణలో సద్గుణ వర్చిని రూపంలో ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు అమ్మవారు ప్రత్యేక దర్శనమిచ్చారు.

## నూతన బస్ సర్వీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు కదిరి టు అనంతపురం నూతన ఏపీఎస్ఆ ర్టీసీ బస్సులు మంగళ వారం రాత్రి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట బస్సును నడపడం జరిగింది. కదిరి నుంచి అనంతపురం వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా బస్సు సర్వీసులను ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే ప్రయాణికులకు ఆర్టీసీ ప్రయాణికులు ఆదరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ మైనుద్దీన్ తో పాటు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## బోధన, పరిశోధన సామర్థ్యాలపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగర శివారులోని రాఘవేంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (రైపర్) కళాశాలలో ఈనెల 3 నుండి 7 తేదీ వరకు ఐదు రోజుల పాటు జరగనున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంగళవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా జేఎన్టీయూఏ ఇన్‌ఛార్జ్ వైస్-ఛాన్సలర్ సుధర్శన రావు, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి నుండి ప్రొఫెసర్ డాక్టర్ డి సుజాత, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ కుమార్ చోకలింగం, హెడ్ క్లినికల్ రీసెర్చ్, దూజీ, బెంగళూరు, ప్రిన్సిపాల్ డాక్టర్ వై. పద్మనాభ రెడ్డి, రైపర్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఉమా మహేశ్వర రావు మరియు అకాడమిక్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ కుమార్ హాజరయ్యారు.అసోసియేట్ ప్రొఫెసర్ కె. సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ ఎఫ్‌డీపీ, ఫ్యాకల్టీ సభ్యుల బోధన , పరిశోధన సామర్థ్యాలను పెంపొందించడం లక్ష్యంగా కార్యక్రమం కొనసాగుతుంది. అధునాతన పాఠ్యసాహిత్య పద్ధతులు, పరిశోధన పద్ధతులు , పరిశ్రమ-అకాడమియా సహకారాలతో సహా విస్తృత శ్రేణి అంశాలను కవర్ చేస్తుంది.అటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా, రైపర్ అకాడమిక్ ప్రతిభ, వృత్తి వికాసానికి కట్టుబడి ఉందని పునరుద్ఘాటిస్తుంది. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను జేఎన్‌టీయూఏ వైస్-ఛాన్సలర్ డాక్టర్ సుధర్శన రావు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమ రంగం నుండి ప్రముఖులను రిసోర్స్ పర్సన్‌లుగా ఆహ్వానించిన కళాశాల యాజమాన్యానికి ఆయన ప్రశంసలు తెలిపారు. ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో ఆవిష్కరణాత్మక అంశాలను చేర్చి, వివిధ రంగాల నుండి ప్రముఖ రిసోర్స్ పర్సన్‌లను ఆహ్వానించినందుకు జేఎన్‌టీయూఏ వైస్-ఛాన్సలర్ డాక్టర్ సుధర్శన రావు సోమశేఖర్ ను ప్రశంసించారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

పరిగి మేజర్ న్యూస్: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సం సందర్భంగా పరిగి మండలంలోని భవిత కేంద్రం నందు దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎంఈవో -%×% లక్ష్మీదేవి మరియు ఎంఈవో 2 శేషాచలం జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కృపా సత్యరాజ్ హాజరయ్యారు.ఎంఈవో -1 లక్ష్మీదేవి మేడం మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలను అందరితో సమానంగా చూసుకోవాలని మరియు మిమ్మిలను భవిత కేంద్రంలో చేర్పించాలని దివ్యాంగుల పిల్లల భవిత కేంద్రంకు రావడం దివ్యాంగుల అభివృద్ధి చెందుతున్నారని మరియు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా మెడికల్ అడ్వైజర్ సుబ్రమణ్యం పిల్లలకు (బహుమతులను అందజేసారు ఈ కార్యక్రమంలో బాబా పక్రుద్దీన్ విమల భవిత కేంద్రం టీచర్స్ మమత రేవతి గాయిత్రి పిల్లలల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పరస్పర దూషణలతో రెడ్ల పరువును బజారుకీడ్చవద్దు...

## - ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని రెడ్డి ప్రజాప్రతినిధులు పరస్పరం బహిరంగంగా దూషించుకుంటూ రెడ్లను సమాజంలో అసహించుకొనే రీతిలో ప్రవర్తించడం తగదని ఓ.సి. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డి. కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జె.సి.ప్రభాకర్ రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కాకాని గోవర్ధన్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తదితర రెడ్డి ప్రజాప్రతినిధులు తమ ఆర్థిక రాజకీయ ప్రయోజనాల కోసం బజారునపడి దూషించుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వై.యస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఓటమి చెందిన అనంతరం రెడ్డి కులస్థులు తీవ్ర నిరాశ నిస్పృహలతో ఉన్న నేపధ్యంలో వివిధ పార్టీలకు చెందిన రెడ్డి ప్రజాప్రతినిధులు రెడ్లతో పాటు ఇతర సామాజిక వర్గాలలో చులకన అయ్యేలా బాధ్యతారహితంగా ప్రవర్తించడం తగదని అన్నారు. సమాజంలో అన్ని సామాజిక వర్గాల వారు ఐక్యంగా తమ కులాల అభివృద్ధికి, రాజకీయ ఎదుగుదలకు కృషిచేస్తుంటే రెడ్డి ప్రజాప్రతినిధులు మాత్రం ఆర్థిక వనరులు పొందేందుకు పోటీలు పడుతూ బజారున పడటం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వంలో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటుచేసి నిధులు కేటాయించకుండా అన్యాయం చేసారని ఈ ప్రభుత్వంలో ఇప్పటి వరకు రెడ్డి కార్పోరేషన్ కూడా ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తంచేసారు. రాష్ట్రంలో అనేకమంది రెడ్డి సామాజిక వర్గం వారు ఆర్థిక ఇబ్బందులతో విద్యా, ఉద్యోగ అవకాశాలు లభించక సమస్యలతో ఇబ్బందులను ఎదుర్కుంటూ వుంటే కోట్లాదిరూపాయలు సంపాదించుకున్న రెడ్డి నాయకులు వారిని ఆదుకోకపోవడం దురదృష్టకరమన్నారు. రెడ్డి నాయకుల ప్రవర్తన వలన గతంలో చట్ట సభలలో 51 మంది రెడ్లు ప్రాతినిధ్యం వహిస్తుండగా ప్రస్తుతం ఆ సంఖ్య 30 స్థానాలకు దిగజారిపోయిందని, ఇది ఆందోళ కలిగించే అంశమని ఆయన పేర్కొన్నారు. ఇతర సామాజిక వర్గాలకు ఆదర్శంగా నిలవాల్సిన రెడ్డి నాయకులు ప్రజలు అసహించుకొనేలా ప్రజా సంక్షేమం కోసం రాజకీయ పోరాటం చేయలేకని పదవుల కోసం, ఆర్థిక వనరుల కోసం ప్రాకులాడుతూ ప్రవర్తించడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో రెడ్డి జన సంఘం అధ్యక్షులు సురేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కిషోర్ రెడ్డి, రెడ్డి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి శేషాద్రి రెడ్డి, కోశాధికారి రామకృష్ణారెడ్డి, చంద్రమౌళి రెడ్డి, ఓసి సంఘం బుర్ర జయవర్ధన్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశం



**అగలి మేజర్ న్యూస్:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శివానంద ఆధ్వర్యంలో మంగళవారం ప్రతినెలా జరిగే ఆశా డే కార్యక్రమం కాంప్లిమెంటరీ ఫీడింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివానంద మాట్లాడుతూ గ్రామాలలో ఇంటింటి సర్వేవ్యాధుల పట్ల గ్రామస్తులకు అవగాహన కలిగించడం, తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది. ఆశా కార్యకర్తలు వారి వారి ఏరియా పరిధిలో క్షయ రోగులు, కుష్టు రోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉన్నవారిని గుర్తించి వైద్యశాలకు తీసుకురావాలన్నారు. గర్భిణీలు నెలవారి టీకాలు వేయించుకుం టున్నారా లేదా మందులు తీసుకుంటున్నారా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. ముఖ్యంగా హైరిస్క్ గర్భిణీలను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రసవాలకు తీసుకురావాలని ఇక్కడ కాకపోతే మడకశిర, హిందూపురం ఆసుపత్రులకు సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. ఏఎన్ఎం లు రక్తపరీక్షలు నిర్వహించాలని, ప్రతి గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేటట్లు చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవిస్తే వచ్చే బెనిఫిట్స్ ప్రభుత్వ పథకాల గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివానంద, సూపర్వైజర్ నర్సారెడ్డి, పి.హెచ్. ఎన్. లక్ష్మీదేవి, సి.హెచ్.ఓ. లు గంగిరెడ్డి, సుధాకర్,సుబ్బయ్య ఏ.ఎన్.ఎం.లు మమత, మంజుల, మేరీ,షాకీ బాయి, లక్ష్మీదేవి,భీక్షావతి, ఎం.ఎల్. హెచ్. పి. లు స్వర్ణలత, రక్షిత, యోగేశ్వరి, గీత, భూషణ్ నాయక్, ఆశా వర్కర్లు లక్ష్మీ, మహాలక్ష్మి, త్రివేణి,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగులు దినోత్సవం

తలుపుల, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని భవిత కేంద్రం ముందు మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ వెంకట్ రాముడు, ఎంపీడీవో రామా నాయక్, జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్ హెచ్ఎం శంకరప్ప, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, ప్రధానోపాధ్యాయులు శాంతమ్మ ,శంకర్ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ ఎద్దుల రాముడు, ఐఆర్‌టి భారతి, శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు. మాట్లాడుతూ ప్రత్యేక పిల్లలను అందరితో సమానంగా చూసుకోవాలని, దివ్యాంగుల్లో కూడా ఎంతో అభివృద్ధి చెందారని, ఉన్నత పదవులు పొందాలని, ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా అవ సరాలను ఫిజియో థెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం దివ్యాంగులకు రవాణా అవసరాలు నిమిత్తం ఏడాదికి మూడు వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేశారని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత అయిన పిల్లలకు ప్రోత్సాహక బహుమతి ఒక్కొక్కరికి 500 చొప్పున పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫిజియోథెరపి రామ్మోహన్, ఎంపీటీసీ వెంకటేష్, ఎం ఆర్ సి కార్యాలయ సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బీసీ కార్పొరేషన్ ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేయాలి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ కులాల చెందిన నిరుద్యోగ యువతకు, ప్రజలకు స్వయం ఉపాధి రుణాలను షరతులు, షూరిటీలు లేకుండా విరివిగా రుణాలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రమణ్యంను కలిసి సబ్సిడీ రుణాలు, పథకాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు కలిశారు. డి.జగదీష్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి వెనకబడిన వర్గాలకు చేతివృత్తిదారులకు ఈ పేద కుటుంబాలకు నిధులు నిధులు వచ్చాయని బీసీ కార్పొరేషన్ ఈడీని అడగడం జరిగిందన్నారు. ఈడి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబోతున్నాయి అని వస్తే మీకు వెంటనే తెలియజేస్తామన్నారు. నిధులు వచ్చిన వెంటనే రజక ,నాయి ,బ్రాహ్మ ,గొర్రు మేకల పెంపకదారులకు ,మేదర్లకు ,కుమ్మర్లకు ,చేనేత కార్మికులకు ,వడ్డెర్లకు, స్వర్ణకారులకు గీత కార్మికులకు అణగారిన వర్గాలకు నిధులు ఇచ్చి ఆదుకోవాలని డి జగదీష్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ఏఈకు వినతి : సిపిఐ నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ఆలూరు రోడ్డు ఏడీ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి ఏఈకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి రాము రాయల్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేసినటువంటి సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మఠం, వీరభద్ర స్వామి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి. రాము రాయల్, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ లు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు పైన విద్యుత్ వినియోగదారుల వినతి ఈనెల 20వ తేదీ వరకు గడువు ఉంది కానీ కూటమి ప్రభుత్వం ఈ నెల 1వ తేదీ నుంచి రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులపై రూ.15485కోట్లు మోపుతుందని, ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచమని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత సర్దుబాటు చార్జీలు పేరుతో ప్రజలపై పెను భారాన్ని మోపుతున్నారన్నారు. దీనిని బట్టి శిరిడి సాయి, ఆదాని విద్యుత్ తయారీ సంస్థల దగ్గర లంచం తీసుకున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే గుజరాత్ లో ఒక యూనిట్ కు ఒక్క రూపాయి 99 పైసలు ఉంటే, ఆంధ్రప్రదేశ్లో మాత్రం రెండు రూపాయల 49 పైసలు యూనిట్ ద్వారా ఉంది ఈ విధంగా 25 సంవత్సరాలు ప్రజలపై పెనుబారం మోపుతున్నారు. ఇప్పటికైన సర్దుబాటు చార్జీల విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించకపోతే కలిసి వచ్చే రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున భారత కమ్యూనిస్టు పార్టీ మండల పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల శాఖా కార్యదర్శులు ఎం గురుస్వామి, దండు గోవిందు, నాగరాజు, సూర్యనారాయణ, సయ్యద్ భాష, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీకృష్ణ, నందగోపాల్, ఏఐటీయూసీ మండల ఉపాధ్యక్షుడు కొత్తపల్లి మల్లయ్య, ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, సిపిఐ నాయకులు దౌలా, రంగనాయకులు, దండు భాస్కర్, బీటీ పకీరప్ప కాలనీ నాయకులు, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలి



**గుత్తి, మేజర్ న్యూస్ :** పెంచిన విద్యుత్ చార్జీలు, యూజెస్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట మంగళవారం సిపిఐ నాయకులు ధర్నా చేశారు. సిపిఐ నాయకులు రాజు యాదవ్, మండల కార్యదర్శి రాందాస్ అద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత వైఎస్సార్ ప్రభుత్వంలో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని మరి కమ్యూనిస్టు పార్టీలు టిడిపి అందరం కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి కూటమి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలు క్రిందట విద్యుత్ ఒప్పందాల ప్రకారం పది సంవత్సరాలు ప్రజలపై భారం మోపిందని చెప్పి జగన్మోహన్ రెడ్డి పైన ఇప్పుడున్నటువంటి కూటమి ప్రభుత్వం చెప్తూ వస్తుంది మరి 15 వేల కోట్ల రూపాయలు ప్రజల పైన వ్యవసాయ రైతుల పైన కూలీల పైన మోపడం జరుగుతుందని వారు వివరించారు. మరి ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం మా ప్రభుత్వము అధికారంలోకి వస్తే ఎలాంటి విద్యుత్తి చార్జీలు పెంచమని వాగ్దానం చేసిన నాయకులు మరి ప్రభుత్వానికి ఎన్ని కష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా ప్రజలపై భారం మోపడం తగదని వారు అందోళన చేశారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ గుంతకల్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి రమేష్ బాబు మరియు గుత్తి మండల సహాయ కార్యదర్శి మధుసూదన్ రావు, నరసింహయ్య, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకట్రాముడు, పట్టణ సహాయ కార్యదర్శి ఆటో నజీర్, సీనియర్ నాయకులు డానియల్, ఆర్ఎస్ భాష, షఫీ, రామకృష్ణ, పొన్నూరు సాబ్, చెట్నేపల్లి వెంకటేష్, మల్లికార్జున తదిరులు పాల్గొన్నారు.

## అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరపాలక సమస్త కు సంబంధించిన డ్రైవర్ల సమస్యలు పరిష్కారం దిశగా నడుస్తున్న కమిషనర్, నరసింహకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగినది. జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు బండ్లు మరమత్తుల పైన డ్రైవర్ల జీతంలోనే పనులు మరమ్మత్తులు చేయించుకుంటూ అనేక ఇబ్బందులు పడుతూ ప్రజలకి అనునిత్యం సేవలు అందిస్తున్న డ్రైవర్ల కష్టాలను గుర్తించిన వంటి కమిషనర్, డి నరసింహ ఏన్విరాన్మెంట్ డి ఈ గా ఇన్చార్జి ఇవ్వకపోయినా ఆయన గతంలో చేసిన అనుభవాలు దృష్టిలో ఉంచుకొని అటు నగరపాలక సంస్థకు మంచి పేరు తెస్తూ ఇటు డ్రైవర్ల అనేక సమస్యల పైన ఇబ్బంది పడుతున్న వారి సమస్యల వైపున అడుగులు వేస్తూ ఇప్పటికే దాదాపుగా మూడవ సర్కిల్ కు సంబంధించి కంపాక్టర్ను , ఆరవ సర్కిల్ కి సంబంధించి కంపాక్టర్ మరియు టిప్పర్ను, ఐదవ సరికి సంబంధించిన టా క్టర్ ని ఇలా ఐదు వెహికల్ మరమ్మతులు చేయించి డ్రైవర్ల కష్టాల్లో పాలు పంచుకోవడం జరిగినది డ్రైవర్లు కూడా ఆనందం వ్యక్తం చేస్తూ ఇలాంటి అధికారి కి పూర్తి బాధ్యత ఇవ్వాలని ఎన్విరాన్మెంట్ డీఈ గా ఆర్డర్స్ ఇస్తే అనేక సమస్యలను పరిష్కారం దిశగా నడుస్తాడని అనంతపురం పట్టణ ప్రజలు వాటర్ సెక్షన్ సంబంధించి కూడా ఇలాంటి ఇబ్బంది లేకుండా చేయగల శక్తి సామర్థ్యాలు డి ఈ నరసింహ కి ఉన్నాయని , ఇప్పటికైనా , అనంతపురం శాసనసభ్యులు ఎమ్మెల్యే ,నగరపాలక సంస్థకు సంబంధించిన కమిషనర్ పాలకవర్గం సంబంధించిన మేయర్ డిప్యూటీ మేయర్లు డి ఈ నరసింహ పూర్తి బాధ్యతలు ఇచ్చి అనంతపురాన్ని సుందరీకరణ చేసే విధంగా ఏర్పాటు చేయాలని అలాగే కార్పొరేషన్ కు సంబంధించిన మర్యాదలు నిలబెట్టే విధంగా కృషి చేసే అధికారులకు పూర్తిస్థాయి బాధ్యత ఇవ్వాలని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్న నగరపాలక సంస్థ డ్రైవర్లు తెలిపారు.



## గార్బేజ్, క్లాప్ ఆటో డ్రైవర్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

### – సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ

**అనంతపురం రూరల్ లేజర్ న్యూస్ :** అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కోవిడ్, మలేరియా, గార్బేజి వర్కర్స్, మినీ జెసిపి, క్లాప్ ఆటో డ్రైవర్స్ కు సంబంధించి నాలుగు నెలల జీతాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయముకు వెళ్లి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ ఈ విషయంపై పరిశీలించి ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ నాయకులతో సుదీర్ఘంగా మాట్లాడి అనంతపురం మున్సిపల్ ఆర్డీతో, మున్సిపల్ కమిషనర్లతో చర్చించి సమస్య పరిష్కరించి వెంటనే జీతాలు వేయిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సి తిరుపాల్, అధ్యక్షులు ఎం అజయ్ బాబు, ఉపాధ్యక్షులు కేఆర్ సురేష్ బాబు, కార్యదర్శి జూటూరు పెద్దన్న, సహాయక కార్యదర్శి ఎస్ వెంకట నరసయ్య, ట్రెజరర్ ఎం ఓబులేసు, జి రాయుడు, ఈశ్వరయ్య, గోపాల్ ,నాగన్న ,ప్రవీణ్ రామంజి, తదితరులు పాల్గొన్నారు.



## భారత జాతీయ మహిళా సమాఖ్య జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### ఎన్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పార్వతీ ప్రసాద్ పిలుపు

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఈ నెల 6, 7, 8వ తేదీలలో డిల్లీలో జరుగు భారత జాతీయ మహిళా సమాఖ్య 22వ జాతీయ మహా సభలను జయప్రదం చేయాలని ఎన్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పార్వతి ప్రసాద్ మహిళలను కోరారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం కూడేరులో కరపత్రాలను పంపిణీ చేస్తూ కార్య కర్తలను సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అదిగమించేందు కుసంఘటితంగా ఉద్య మించాలని లక్ష్యంతో సమావేశాలు ఏర్పాటు చేశారని తెలిపారు. కావున జరగబోవు మహాసభలకు పెద్ద ఎత్తున మహిళలు తరలి రావాలని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయురాలు నారాయణమ్మ, వనజ, గీత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆటోనగర్‌లో చినుకు పడితే చిత్తడే..

### పలు సమస్యలపై కౌన్సిలర్ ఎదుట మొరపెట్టుకున్న ప్రజలు



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్ :** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ఆటోనగర్ లో పలు కాలనీలో చిన్నపాటి వర్షం పడిన ఉన్న మట్టి రోడ్డులు చిత్తడి చిత్తడిగా బురద మయంగా మారుతుందని ఇల్లు నుంచి బయట రావాలన్నా కూడా పడితే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని వెళ్లాల్సిందే అంటూ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో కనీసం సౌకర్యాలు లేవని ముఖ్యంగా డ్రైనేజీ వాటర్ సమస్య నెలకుందని కౌన్సిలర్ రహమద్‌బికి ప్రజలు మొరపెట్టుకున్నారు. ప్రభుత్వాలు మారుతున్న మా సమస్య ఇలాగే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షం పడితే ఉన్న సమస్యకు మరో సమస్య మొదలవుతూ ఉంది. పాఠశాలలకు పిల్లలను పంపాలంటే భయం భయంగా తోడు వెళ్లాల్సిన పరిస్థితి, ఎన్నో సంవత్సరాల నుండి పడుతున్న ఇబ్బందులను, మా పరిస్థితిని చూడండి అంటూ కౌన్సిలర్ కు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రహమద్ బి మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్లు, డ్రైనేజీ, నీటి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం




**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగళి లోని భవిత కేంద్రం నందు మంగళవారం దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం నుండి అగళి బస్టాండ్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం భవిత సెంటర్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి చంద్రశేఖర్ నాయుడు, అగళి ప్రధానోపాధ్యాయులు వరదరాజులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు మరియు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. ప్రధానోపాధ్యాయులు వరదరాజులు మాట్లాడుతూ ఏ ఒక్క తల్లి తండ్రి కృంగిపోకుండా తమ పిల్లలను విద్యాబ్యాసం చేయించి ప్రోత్సహిస్తే ఖచ్చితంగా వారు అభివృద్ధిని సాధిస్తారని తెలిపారు. అనంతరం ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ నాయుడు హెచ్ఎంలు వరదరాజులు,హసీనా, ఉపాధ్యాయులు చైతన్య, తిప్పేస్వామి,విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణుకా యల్లమ్మ సోసైటీ ఎన్నికల్లో

# జగలేటి నాగేశ్వరరావు గౌడ్ విజయం..

**- అందరినీ కలుపుకుని ముందుకు వెలుతాం.. - బీసీ రమేష్ గౌడ్ సభ్యులకు పిలుపు**





అనంతపురం విద్య మేజర్ న్యూస్ :శ్రీ రేణుకా యల్లమ్మ సోషల్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఎన్నికల్లో అధ్యక్షునిగా జగలేటి నాగేశ్వర రావు గౌడ్ విజయం సాధించారు. నూతన అధ్యక్షులు జగలేటి నాగేశ్వర రావు గౌడ్ విజయానికి సహకరించిన ఫ్యానల్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు బీసీ రమేష్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ రమేష్ గౌడ్ మాట్లాడతూ.. సహ ఫ్యానల్‌కు పోటీ చేసిన వ్యక్తికి సహకరించిన కిరణ్‌గౌడ్ ఫ్యానల్ ఓడిపోయి నప్పటికీ వారి సలహాలు, సూచనలు తీసుకుని అభివృద్ధికి కృషి చేస్తామని శ్రీ రేణుకా యల్లమ్మ దేవాలయాన్ని కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ ఎన్నికలు నిర్వహించడం ఇష్టం లేనప్పటికీ కొందరి అసహనంతో ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎనప్నికల్లో ఎవరు గెలిచినా అందరూ ఏకతాటిపై ఉండి అభివృద్ధికి కృషి చేద్దామని ఈ సందర్భంగా బీసీ రమేష్ గౌడ్ తెలియజేశారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన జగలేటి నాగేశ్వరరావు గౌడ్‌కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అనంతరం జగలేటి నాగేశ్వర రావు గౌడ్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు కృషి చేసిన కుటుంబ సభ్యులందరికీ, ఫ్యానల్ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తనకు అధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు గౌడ కులస్తులందరికీ రుణపడి ఉంటానని, శ్రీ రేణుకా యల్లమ్మ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ అధికారులు డాక్టర్ శంకర్ గౌడ్, హరిబాబు, కుళ్లాయిస్వామి, ఫ్యానల్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.